కార్యకర్తలు బీజేపీని బలోపేతం చేయాలి

బెజ్జూరు, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో బీజేపీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ మండలాధ్యక్షుడు తిరుపతి అన్నారు. మండలంలోని సలుగుపల్లి గ్రామంలో శనివారం నిర్వహించిన బీజేపీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఇప్పటి నుంచే గ్రామాల్లో కార్యకర్తలు పటిష్ఠంగా పని చేయాలని కోరారు. స్థానిక సంస్థల్లో సత్తా చాటాడమే ధ్యేయంగా కార్యకర్తలు పని చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. రాబోయే రోజుల్లో ఉపాధి హామీ పథకంలో రోడ్ల నిర్మాణం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కోరారు. పర్యావరణ పరిరక్షణ కార్యక్ర మంలో మొక్క లు నాటారు. కార్యక్రమంలో నాయకు లు దిగంబర్, మోహన్, దిలీప్, తిరుపతి, శంకరయ్య, రాకేష్, బాలకృష్ణ, ఇందిరా, శంకరమ్మ పాల్గొన్నారు.

దివ్యాంగులు ఉపకరణాలకు దరఖాస్తులు చేసుకోవాలి

ఆసిఫాబాద్‌రూరల్, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): దివ్యాంగులకు ఉపకరణాలు మంజూరు చేయడానికి తెలంగాణ ప్రభుత్వం దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల సంక్షేమ శాఖ, తెలంగాణ దివ్యాంగుల సహాయక సమితి ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్ ఆడెపు భాస్కర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 7 నుంచి 18వ తేదీ వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, ఎలాంటి సందేహాలు ఉన్నా హెల్ప్‌లైన్ 155326ను సంప్రదించవచ్చని సూచించారు. జిల్లాకు 22 రెట్రోఫిట్మెంట్ స్కూటీలు, 6 బ్యాటరీ వీల్ చైర్‌లు, 9 మొబైల్ బిజినెస్ బాటరీ ట్రై సైకిల్, 1 బాటరీ మినీ ట్రేడింగ్ ఆటో వెహికల్, 2 హైబ్రీడ్ వీల్ చైర్, 11 లాప్ టాప్స్, 5 ట్యాబ్స్‌లు, 1 5జి స్మార్ట్ ఫోన్, 11 చేతి కర్రలు, 3 వీల్ చైర్స్, 1 చెవి మెషిన్, 3 ట్రై సైకిల్, 5 స్మార్ట్ కేన్స్‌లు కేటాయించినట్లు తెలిపారు. అర్హులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

వామ్మో.. జూన్!



ఏడాదంతా సాఫీగా సాగిపోవాలంటే జూన్ నెల ఎంతో కీలకం. పిల్లల చదువులు, వ్యవ సాయానికి పంట పెట్టుబడులు, వ్యాధుల నుంచి రక్షణ.. ఇలా అన్ని రకాల ఖర్చులు ఒకసారే మీదపడనున్నాయి. ఈ నెలలోనే కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే ఈ ఇబ్బందుల నుంచి బయటపడే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.

- తలకుమించిన భారంగా సామాన్యుల బడ్జెట్
- ఓ వైపు స్కూల్ ఫీజులు, పుస్తకాల ఖర్చులు
- మరో వైపు ఎరువులు, విత్తనాల కొనుగోళ్లు
- వాతావరణ మార్పులతో సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం

కౌటాల, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): జూన్ వచ్చిందంటే చాలు సామాన్య, మధ్య తరగతి కుటుంబీకుల గుండె గుబేలుమంటుంది. పిల్లల స్కూల్ ఫీజులు తలుచుకుంటే ఫీజులు ఎగిరి పోయే పరిస్థితి. అంతేనా.. యూనిఫారం, పుస్తకాలు, ఇతరాత్ర అవసరాల కొనుగోలు లెక్కలు వేసుకుంటేనే గుండె బరువెక్కించే ఆర్థిక భారం. ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులు వేలకు వేలు చెల్లించాల్సి ఉంటుంది. పట్టణ ప్రాంతాల్లో అయితే లక్షల్లోనే ఫీజులు ఉంటున్నాయి. ప్రభుత్వం ఫీజుల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని చెబుతున్నా ఆచరణకు మాత్రం నోచుకోవడం లేదు. జిల్లాలో 1,258 ప్రభుత్వ, సుమారు 250 ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయి. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు పిల్లల తల్లిదండ్రుల నుంచి ముక్కు పిండి వసూలు చేస్తున్నాయి.

ఎల్‌కేజీ, యూకేజీల్లో చేర్పించాలంటేనే వేల రూపాయలు చెల్లించాల్సి వస్తోంది. ఒక్కటే కాదు. యూనిఫాం కొనుగోలుకు సైతం వేలల్లోనే ఖర్చు భరించాల్సి వస్తోంది. ఇక కొన్ని పాఠశాలలు పుస్తకాలను కూడా విక్రయిస్తున్నాయి. మార్కెట్ ధరలతో సంబంధం లేకుండా వాత పెడుతున్నాయి. అనివార్యంగా తల్లిదండ్రులు అధిక ధరలను భరించి కొనుగోలు చేయాల్సిన పరిస్థితే. ఇక రవాణా సౌకర్యం కోసం స్కూల్ బస్సుల ఫీజు మోత. ఇవన్నీ తప్పని సరిగా చేయాల్సిందే. పిల్లల ఫీజుల కోసం రెండు చేతుల సంపాదన ఉన్న కుటుంబాలు సైతం చేబదుళ్లు, వడ్డీకి రుణాలు తీసుకునే పరిస్థితే ఉంటుంది. ముఖ్యంగా ప్రైవేటు స్కూల్ ఫీజుల విషయంలో నర్సరీలోనే రూ.20 నుంచి రూ. 30 వేలు పైగా చెల్లించాల్సి ఉంటుంది. ఒక కొంచెం పేరెన్నిక పాఠశాలలో అయితే ఫీజులు సగటు జీవికి పెను భారంగానే మారాయి. ఇద్దరు పిల్లలకు ఫీజులు చెల్లించాల్సి వస్తే లక్ష రూపాయలకు పైగానే జూన్‌లో సమకూర్చుకోవాల్సిన పరిస్థితి. నెలకొంది.



సాగు వ్యయం..

వ్యవసాయంలో ఏటా పెట్టుబడి పెరుగుతుందే తప్ప తగ్గడం లేదు. కూలీల ఖర్చు 30 నుంచి 40 శాతం వరకు పెరిగింది. విత్తనాలు, పురుగుల మందులు, ఎరువుల ధరలు భారీగా పెరిగిపోయాయి. జిల్లాలో సుమారు 4.45లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగ య్యే అవకాశ మున్నదని వ్యవసాయ శాఖాధికారులు అంచనా వేశారు. పత్తి, కంది, వరి, మొక్కజొన్న, కూరగాయలు రైతులు ఎక్కువగా సాగు చేయనున్నారు. తొలకరి చినుకులు పలకరించడంతో రైతులు సేద్యానికి సమాయత్తమవుతున్నారు. అన్నదాతలకు సాగులో ఖర్చులు తగ్గించుకునేందుకు విత్తనాలు సొంతంగా తయారు చేసుకోవడం, యాంత్రీకరణతో కూలీల ఖర్చు తగ్గించుకోవడం, వ్యవసాయంలో వస్తున్న ఆధునిక సాంకేతికతను వినియోగించుకోవడం



ద్వారా ఖర్చు తగ్గించుకుని లాభాలను పెంచుకు నేలా ప్రణాళిక చేసుకోవాలని నిపుణులు సూచి స్తున్నారు.

వ్యాధుల పంజా..

వాతావరణ మార్పులతో వ్యాధులు పంజా విసిరేందుకు సిద్ధంగా ఉంటాయి. వర్షాలు కురుస్తుండడంతో దోమల బెడద ఎక్కువగా ఉంటుంది. జ్వరం, గొంతు నొప్పి, జలుబు, దగ్గు సమస్యలు తలెత్తుతాయి. దీంతో ఆసుపత్రులకు వెళ్లక తప్పని పరిస్థితి. జిల్లాలో 22 పీహెచ్‌సీలు ఉన్నాయి. మరో మూడు సీహెచ్‌సీలు, జిల్లా కేంద్రంలో ప్రధాన ఆసుపత్రిలో రోగులకు సేవలు అందిస్తున్నారు. జిల్లాలోని కాగజ్‌నగర్‌లో తదితర ప్రాంతాల్లో ప్రైవేట్ ఆసుపత్రులు ఉన్నాయి. జ్వరం వచ్చి ఆసుపత్రి పాలైతే 10 నుంచి30 వేల రూపాయల వరకు ఖర్చవుతుంది. ఇంట్లో ఉండి చికిత్స చేయిం చుకున్నా ఔషధాలు, రక్తపరీక్షల రూపంలో సుమరు ఐదు వేల రూపాయలు కావల్సిందే. వారం రోజులు కూలికి వెళ్లక పోతే సుమారు ఆరు వేల రూపాయల వరకు ఆదాయం పోగొట్టుకోవల్సిందే. వ్యాధుల బారిన పడితే అప్పు చేయక తప్పని పరిస్థితి ఉంటుంది. సీజనల్ వ్యాధుల బారిన పడకుండా వర్షాకాలంలో జాగ్రత్తలు పాటించాలని నిపుణులు సూచిస్తున్నారు. ఇంటి పరిసరాల్లో వర్షం నీరు నిల్వ ఉండకుండా చూసు కోవాలని చెబుతున్నారు. దోమలు వృద్ధి చెందకుండా చెత్తాచెదారం తొలగించాలని సూచిస్తున్నారు.



మూతపడిన బడిని తెరిపించిన ఎంఈవో



కొమ్ముగూడలో పాఠశాలలో విద్యార్థులతో ఎంఈవో సుభాష్

ఆసిఫాబాద్‌రూరల్, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొమ్ముగూడ గ్రామంలో మూడేళ్ల క్రితం మూతపడిన బడిని శనివారం ఎంఈవో రాథోడ్ సుభాష్ తెరిపించారు. బడి మూతపడిన విషయం తెలుసుకున్న ఎంఈవో సీఆర్పీ నగేష్‌ను ఆ గ్రామానికి పంపించి గ్రామస్థులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ సంవత్సరం గ్రామంలోనే పాఠశాల నడుపుదామని చెప్పి పిల్లలను ఇదే పాఠశాలలో చేర్పించాలని సూచించారు. గ్రామస్థులు ఒప్పుకోవడంతో బడి తెరిపించారు. పిల్లలందరికి ఉచిత పుస్తకాలు, ఉచిత నోట్‌బుక్స్, దుస్తులు, భోజనం కూడా ఉంటుందని ఎంఈవో తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని చెప్పారు. ప్రభుత్వం పాఠశాలల బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నదని తెలిపారు.

పేకాట స్థావరంపై దాడి

కౌటాల, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కన్నెపల్లి గ్రామంలో శనివారం పేకాట స్థావరంపై దాడి చేసి 12 మందిని అదుపులోకి తీసుకున్నామని పోలీసులు తెలిపారు. తమకు అందిన సమాచారం మేరకు పేకాట స్థావరంపై దాడి చేసి 12 మంది పట్టుకుని వారి నుంచి రూ.10,880 నగదుతో పాటు ఐదు ఫోన్‌లు, మూడు బైక్‌లు సీజ్ చేసినట్లు తెలిపారు. పేకాట ఆడుతున్నట్లు గుర్తిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

బొగ్గు నాణ్యత విస్మరించకూడదు



మాట్లాడుతున్న జీఎం విజయభాస్కర్‌రెడ్డి

రెబ్బెన, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): అధిక ఉత్పత్తి సాధించే క్రమంలో బొగ్గు నాణ్యతను విస్మరించరాదని బెల్లంపల్లి ఏరియా జీఎం విజయ భాస్కర్ రెడ్డి అన్నారు. ఖైరిగూడ ఓపెన్‌కాస్టు ప్రాజెక్టులో శనివారం బొగ్గు నాణ్యతపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి చేయటంలో ప్రతీ ఒక్కరి బాధ్యత ఉందన్నారు. ఫ్రంట్‌లైన్ సూపర్‌వైజర్స్ ఎంతో కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. గనుల్లో రక్షణాసూత్రాలు పాటిస్తూ నిర్దేశించిన లక్ష్యం మేరకు బొగ్గు ఉత్పత్తి సాధించాలని సూచించారు. ఉద్యోగులు ప్రమాదాలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రాజెక్టు అధికారి జె.శంకర్, ప్రాజెక్టు ఇంజనీర్ బి.వీరన్న, ఏఐటీయూసీ పిట్ సెక్రటరి ఎం.శ్రీనివాస్, సంక్షేమ అధికారి ఎం రజనికుమార్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలను ఖాళీ చేయించే కుట్రలను అడ్డుకోవాలి



మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బండారు రవికుమార్, పాల్గొన్న నాయకులు

ఆసిఫాబాద్, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో రెవెన్యూ గ్రామాలను, భూములను ఖాళీ చేయించే కుట్రలను అడ్డుకోవాలని సీపీఎం కార్యదర్శి వర్గ సభ్యుడు బండారు రవికుమార్, రాష్ట్ర కమిటీ సభ్యులు బైపాల్ పిలుపునిచ్చారు. స్థానికంగా శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. జిల్లాలోని కాగజ్‌నగర్ ప్రాంతాన్ని టైగర్ జోన్‌గా ప్రకటించడం అన్యాయమని అన్నారు. దీనిలో భాగంగానే అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లు, రోడ్లు, మంచినీటి బోర్లు, త్రీఫేస్ కరెంటు, అంగన్‌వాడీ భవనాలు, స్కూల్ భవనాల నిర్మాణాలను మొదలు కొని జిల్లాలో సాగు నీటి ప్రాజెక్టులైన కుమరం భీం, జగన్నాథ్‌పూర్ ప్రాజెక్టు వరకు నిధుల కేటాయింపు నిలిపివేశారని ఆరోపించారు. పట్టాలు ఉన్న భూముల్లో కూడా వ్యవసాయం చేయకుండా అడ్డుకోవడం రోజు రోజుకుని పెరుగుతుందన్నారు. 1950కి ముందు మ్యాప్ ప్రకారం అటవీ ఉందని, శాటిలైట్ మ్యాప్‌లు ఉన్నాయని భూములు ఖాళీ చేయించడానికి కుట్రలు జరుగుతున్నా యని అన్నారు. గ్రామాల్లో గిరిజన, గిరిజనేతర ప్రజలను ఖాళీ చేయించడానికి రంగం సిద్ధం చేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ ప్రయత్నం పట్ల కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు వెతక వైఖరి అవలంబించకుండా పోరాటానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పాత టైగర్ జోన్‌ని కొత్త ప్రాంతాలకు విస్తరింపజేస్తూ కాగజ్‌నగర్ టైగర్ జోన్‌ని ప్రకటించాడాన్ని సీపీఎం వ్యతిరేకిస్తుందన్నారు. దీనికి వ్యతిరేకంగా ప్రజలను కలుపుకొని ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు రాజన్న, శ్రీనివాస్, ఆనంద్‌కుమార్, కార్తీక్, మాలశ్రీ, టీకానంద్, సాయికృష్ణ, రాజేందర్ పాల్గొన్నారు.

ఘనంగా బక్రీద్



ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు చెబుతున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి

ఆసిఫాబాద్, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా మసీదులు, ఈద్గాల్లో సామూహిక ప్రార్థనలు చేశారు. మత పెద్దలు ప్రార్థనలు చేయించి, సందేశమిచ్చారు. ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో శనివారం బక్రీద్ ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఒకరి కొకరు అలింగనం చేసుకొని శుభకాం క్షలు తెలుపుకున్నారు. ఎమ్మెల్యే కోవలక్ష్మి ఈద్గా వద్దకు వెళ్లి ముస్లీంలకు పండుగ శుభకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తనయుడు సాయి, బీఆర్ఎస్ నాయకులు సరస్వతి, ఆలీబీన్ ఆహ్మద్, నిసార్, ఆహ్మద్, జాబిరె రవిందర్, సాలం తదితరులు పాల్గొన్నారు.

కాగజ్‌నగర్, (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ పట్టణంలో బక్రీద్ వేడుకలు ముస్లింలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఈద్గా వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, సిర్పూరునియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి రావి శ్రీనివాస్‌తో పాటు ఆయా పార్టీల నాయకులు ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఎస్పీ పాటిల్ కాంతిలాల్ సుభాష్, డీఎస్పీ రా మానుజంను బందోబస్తుపై ఆరా తీశారు. బందోబస్తులో సీఐలు ప్రేంకుమార్, శ్రీనివాస్, ఎస్సైలు పాల్గొన్నారు.

రెబ్బెన, (ఆంధ్రజ్యోతి): బక్రీద్ వేడుకలను ముస్లింలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఏఎస్పీ చిత్తరంజన్ ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్సై చంద్రశేఖర్ గట్టి బందోబస్తు నిర్వహించారు.

సిర్పూర్(టి), (ఆంధ్రజ్యోతి): మండలంలోని ముస్లింలు బక్రీద్‌ను ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని కొత్త, పాత ఈద్గాల వద్ద ప్రత్యే క ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. లోనవెల్లి, వెంపల్లి గ్రామాల్లోని ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిం చారు. మండల కేంద్రంలో ఎస్సై కమలాకర్ ఆధ్వర్యంలో బందో బస్తు నిర్వహించారు.

దహెగాం, (ఆంధ్రజ్యోతి): దహెగాం మండలంలోని గొర్రెగుట్ట, బీబ్రా, ఒడ్డుగూడ, మొట్లగూడ, దహెగాం గ్రామాల్లో ముస్లింలు బక్రీద్‌ను ఘనంగా జరుపుకున్నారు. ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహజంచారు. అనంతరం ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

బెజ్జూరు, (ఆంధ్రజ్యోతి): మండలంలో ముస్లింలు బక్రీద్‌ను ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంతో పాటు మర్తిడి, కుకుడ, ఎల్కపల్లి, గోల్కొండ తదితర గ్రామాల్లో బక్రీద్ జరుపుకున్నారు. సందర్భంగా ఆయా గ్రామాల్లో ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

వాంకిడి, (ఆంధ్రజ్యోతి): వాంకిడి మండలంలో ముస్లింలు బక్రీద్‌ను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వాంకిడి మహగాం, గోయగాం గ్రామాల్లో ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఒకరికొకరు శుభాకాంక్షలు తెలిపారు.

కెరమెరి, (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ఈద్గా వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండలంలోని ఝరి, ధనోర, సుర్దాపూర్ గ్రామాల్లో సైతం బక్రీద్ పండగను ఘనంగా జరుపుకున్నారు.

జైనూర్/(సిర్పూర్‌యు), (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంతో పాటు జంగాం, పొలాస, గూడామామడా, పట్నాపూర్, గౌరి, పోచంలొద్ది, తదితర గ్రామాల్లో బక్రీద్‌ను ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. స్థానిక ఈద్గాల వద్ద పెద్ద సంఖ్యలో ముస్లింలు తరలి వచ్చి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సిర్పూర్(యు) మండలం, జైనూరు, లింగాపూర్ ప్రాంతాల ముస్లింలకు మార్కెట్ కమిటీ ఛైర్మన్ కుడిమెత విశ్వనాథ్ తదితరులు ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు.



రెబ్బెనలో చిన్నారికి శుభాకాంక్షలు చెబుతున్న ఏఎస్పీ చిత్తరంజన్



సిర్పూర్(టి)లో ప్రార్థన చేస్తున్న ముస్లింలు



కాగజ్‌నగర్‌లో ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్పీ



కాగజ్‌నగర్‌లోశుభాకాంక్షలు తెలియజేస్తున్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి రావి శ్రీనివాస్

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



ఆసిఫాబాద్‌లో మాట్లాడుతున్న ఎస్‌సీఆర్పీ రవీందర్

ఆసిఫాబాద్‌రూరల్, జూలై 7 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని ఎస్‌సీఆర్పీ రవీందర్ అన్నారు. ఆసిఫాబాద్ బాలికల ఆశ్రమ పాఠశాల స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని పలు గ్రామాల్లో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌సీఆర్పీ రాథోడ్ రవీందర్ మాటాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన ఆంగ్ల విద్య అందిస్తూ విద్యార్థులు ఉచిత పాఠ్య పుస్తకాలు, దుస్తులు, సన్న బియ్యం భోజనం తదితర సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మాదవరావు, ఉపాధ్యాయులు తుకారాం, సురేష్, శ్యామల, అంగన్‌వాడీ టీచర్ లక్ష్మీ, కారోబార్ కైలాస్, తదితరులు పాల్గొన్నారు.

దహెగాం,(ఆంధ్రజ్యోతి): పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ అన్నారు. శనివారం బడిబాట కార్యక్రమంలో ఇంటింటికీ తిరిగి బడిలో పిల్లలను చేర్పించాలని కోరారు. అదే విధంగా అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్నారులు చేర్పించాలని సూచించారు. మండల కేంద్రంతో పాటు పార్వతిపేట గ్రామాల్లో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శారద, ప్రియాంక, అంగన్‌వాడీ టీచర్లు పార్వతి, పద్మ, మమత, కల్పన తదితరులు పాల్గొన్నారు.

వాంకిడి, (ఆంధ్రజ్యోతి): బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని సీఆర్‌పీ సందీప్ అన్నారు. శనివారం మంలంలోని దేవాపూర్, అర్జగూడ గ్రామాల్లో బడిబా ట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బడిమానేసిన పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలని విద్యార్థుల తల్లితండ్రులకు సూచనలు ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాల గురించి వివరించారు. బడి బయట ఉన్న పిల్లల పేర్లను ఈ సందర్భంగా నమోదు చేశారు.

సిర్పూర్(టి), (ఆంధ్రజ్యోతి): బడి బాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని భూపా లపట్నం గ్రామంలో సీఆర్పీ పవన్‌కుమార్, టీఎస్‌యూటీఎఫ్ నాయకులు అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరిని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సీఆర్పీలు, యూటీఎఫ్ నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

చింతలమానేపల్లి, (ఆంధ్రజ్యోతి): మండలంలోని కర్జెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సిబ్బంది శనివారం గ్రామంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళుతూ విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. పాఠశాలల్లో కల్పించే సౌకర్యాలను వివరించారు. కార్యక్రమంలో ఎంఈవో జయరాజు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మద్యం విక్రయాలను నిలిపివేయాలి



ఫిర్యాదు చేసేందుకు వచ్చిన మహిళలు

కౌటాల, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గురుడుపేట గ్రామంలో మద్యం విక్రయాలను నిలిపివేయాలని శనివారం గ్రామానికి చెందిన పలువురు మహిళలు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గ్రామంలో మద్యం తాగి అనారోగ్యంతో ఇప్పటి వరకు 20 మంది మగవారు చనిపోయారని చెప్పారు. దీంతో వారి కుటుంబాలు ఇబ్బంది పడుతున్నాయని తెలిపారు. అలాగే చాలా వరకు పేకాట ఆడుతున్నారని పోలీసులు అరికట్టాలని కోరారు. కార్యక్రమంలో అక్కుబాయి, లక్ష్మీ, మాదవి, కె.లక్ష్మి, నానుబాయి, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

పన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టి

- రాజేందర్, మున్సిపల్ రెవెన్యూ అధికారి



ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

ఆంధ్రజ్యోతి : మున్సిపాలిటీలో పూర్తిస్థాయిలో పన్ను వసూళ్లకు తీసు కుంటున్న చర్యలు ఏంటి?

రెవెన్యూఅధికారి : కాగజ్‌నగర్ మున్సిపాలిటీలో పన్ను వసూలుపై ప్రత్యేకడ్రైవ్ నిర్వహిస్తున్నాం. మున్సిప ల్ కమీషనర్ ఆదేశాల మేరకు పట్ట ణంలో ఉన్న 15,166 గృహాలు, గృహే తర సముదాలకుగానూ నాలుగు వేల గృహాలకు ఇప్పటి వరకు రూ.60 లక్ష లు ఇంటి పన్ను వసూలు చేశాం. వాణిజ్య, ప్రైవేటు కంపెనీల నుంచి పన్ను వసూళ్లపై ప్రత్యేకచర్యలు తీసు కుంటున్నాం. కాగజ్‌నగర్‌లో సిర్పూర్ పేపర్ మిల్లు (ఎస్పీఎం) నుంచి ప్రతీ యేట రూ. 52 లక్షల పన్ను వసూలు చేపడుతున్నాం.

ఆంధ్రజ్యోతి : రెవెన్యూ సెక్షన్‌లో ప్రజలకు అందిస్తున్న సేవలు ఏంటీ?

రెవెన్యూఅధికారి : కాగజ్‌నగర్ మున్సిపాలిటీలో ముఖ్యంగా గృహ, వాణిజ్య పన్ను వసూళ్లకు సంబం ధించిన విషయాలపై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. మున్సి పాలిటీలోని రెవెన్యూసెక్షన్‌లో పట్టణవాసులకు ఇంటియజమాని పేరు మార్పిడి, నూతన గృహాలకు ఇంటి నెంబర్ కేటా యింపు, పన్నుల వసూలుపై ప్రత్యేక దృష్టి పెడుతున్నాం. ప్రజలకు అందు బాటులో అన్ని సేవలు అందేలా కృషి చేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి : మున్సిపల్ పరిధి లోని గృహాలకు సంబంధించి నల్లా బిల్లులు వసూలు తీరు ఎలా ఉంది?

రెవెన్యూఅధికారి : కాగజ్‌నగర్ మున్సిపల్ పరిధిలో ఉన్నటువంటి సు మారు 5వేలకు పైగా ఉన్నటువంటి నల్లా కనెక్షన్ల బిల్లులు ప్రతి నెలా వ సూలు చేపడతున్నాం. ఈ బిల్లుల కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నాం

- కాగజ్‌నగర్ టౌన్, ఆంధ్రజ్యోతి

వాగులు దాటేదెలా?

- వరద వస్తే మారుమూల గ్రామాలకు నిలిచిపోతున్న రాకపోకలు
- హై లెవల్ వంతెనలు లేక అవస్థలు
- అటవీ అనుమతులే అసలు సమస్య



సుశ్మీర్ ఒర్రెను దాటుతున్న ప్రజలు(ఫైల్)

బెజ్జూరు, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): వర్షాకాలం వస్తే చాలు ఆ గ్రామాల ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. మారుమూల గిరిజన గ్రామాల్లో కనీస వసతు లు లేక ప్రజలు తీవ్రఇబ్బందులు పడుతున్నారు. ఆ గ్రామాలకు వెళ్లాలంటే వాగులు దాటాల్సిందే. ఆ గ్రామాల ప్రజలు వాగుదాటే సమయంలో గిరిజనుల బాధలు వర్ణనాతీతం. ఇది బెజ్జూరు మండలంలోని పలు గ్రామాల దుస్థితి. మండలంలోని కుష్నపల్లి-సోమిని గ్రామాల మధ్య రెండులో లెవల్ వంతెనలపై హైలెవల్ వంతెనలు లేక అవస్థలు పడుతున్న దుస్థితి నెలకొంది. ఆయాగ్రామాల మధ్య వంతెనల రెండు నిర్మాణానికి ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం కింద 2014లో సుశ్మీర్ సమీపంలో ఒర్రెపై వంతెన నిర్మానానికి రూ.2.15కోట్లు, కుష్నపల్లి సమీపం లో వంతెన కోసం రూ.2.10కోట్లు నిధులు ప్రభుత్వం మంజూరు చేసింది. అయితే ఈ వంతెనల నిర్మాణానికి అటవీ అనుమతులు లేవన్న కారణంతో పనులు ఆగి పోయాయి. దీంతో ఆయా గ్రామాల మధ్య వంతెనలు లేక దాదాపు 10గ్రామాల గిరిజనులు అనేక అవస్థలు పడుతున్నారు. ఇప్పటికే వర్షాలు ప్రారంభం కావడం తో ఇక తమ కష్టాలు కూడా మొదలైనట్టేనని గిరి గ్రా మాల ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఇంకా ఎన్ని దశాబ్దాలు అభివృద్ధికి దూరంగా గడిపేదంటూ పాల కుల తీరుపై ప్రశ్నిస్తున్నారు.

● నిధులు వెనక్కి..

కుష్నపల్లి-సోమిని గ్రామాల మధ్య వంతెనల నిర్మా ణానికి మంజూరైన నిధులు వెనక్కి మల్లాయి. ఈ రెండువంతెనలు లేక సుశ్మీర్, సోమిని, మొగవెల్లి, సాతసోమిని, గెర్రెగూడ, నాగేపల్లి, బండలగూడ, ఇప్ప ల గూడ తదితర గ్రామాల ప్రజలకు ఏటా ఇబ్బం దులు తప్పడం లేదు. వర్షాకాలంలోనైతే వారు పడే బాధలు చెప్పదలిచినవి కావు. కనీసం వైద్యానికి వెళ్లాలంటే చుట్టూ వాగుల కారణంగా ఎటూ వెళ్లలేని పరిస్థితి. వాగులు ఉప్పొంగినప్పుడల్లా బాహ్య ప్రపం చంతో సంబంధాలు పూర్తిగా తెగిపోయి అవస్థలు పడుతున్నారు. నిధులు మంజూరై దాదాపు పదేళ్లు కావడంతో పనులు చేపట్టకపోవడంతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నిధులను వెనక్కి తీసుకుంది. దీంతో వారి కష్టాలు షరా మామూలే.



కుష్నపల్లి సమీపంలోని ఒర్రె(ఫైల్)

గతంలో పలువురు గర్భిణులు వాగుల కారణంగా కాన్పుకోసం అవస్థలు పడాల్సి వచ్చింది. నాగేపల్లి గ్రామానికి చెందిన ఓ గర్భిణీ గత ఏడాది వాగు కార ణంగా కాన్పుకోసం బయటకు వెళ్లలేక, వైద్యం అందక మృత్యువాత పడింది. ప్రభుత్వం వంతెనల విషయం లో చొరవ చూపడం లేదని గిరిగ్రామాల ప్రజలు ఆవే దన వ్యక్తం చేస్తున్నారు.

● వాగు అవతలి పైపు..

వాగు అవతల ఉన్న గిరిజన గ్రామాల ప్రజలు దశా బ్దాలుగా తిప్పలు పడుతూనే ఉన్నారు. వాగులపై వంతెనలు నిర్మించకపోవడంతో ఎటు వెళ్లాలన్నా వాగులు దాటాల్సిన పరిస్థితి నెలకొంది. వర్షాకాలంలో ఆ గ్రామాలకు వెళ్లేందుకు అవస్థలు తప్పవు. కనీసం 108వాహనం కూడా వెళ్లలేని స్థితి నెలకొంది. దీంతో రోగం వస్తే దేవు డిపై భారం వేయా ల్సిందే. వంతెనల నిర్మాణాలకు వచ్చిన నిధులు కూడా వెనక్కి మల్లడం తో ఆయా గ్రామాల ప్రజలకు ఇక వంతెనల ఏర్పాటు కలగానే మిగిలింది. వంతెనల నిర్మాణానికి అప్పట్లో నిధులు మంజూరు కాగా ఎంతో సంతోషపడ్డ ప్రజలకు ఇప్పుడు నిధులు వెనక్కి మల్లడం చేదు జ్ఞాపకంగా మిగిలింది. మరికొద్ది రోజుల్లో వర్షాలు కురిసినట్లయితే వాగులు ఉప్పొంగే అవకాశం ఉంది. దీంతో ఏటా తి ప్పలు మాత్రం తప్పడం లేదని ఆయా గ్రామాల గిరి జనులు వాపోతున్నారు. ఎన్నికల సమయంలో ఓట్ల కోసం గ్రామాలకు వచ్చే నాయకులు ఎన్నికలయ్యాక మాత్రం తమ గోడును పట్టించుకోవడం లేదని వాపోతున్నారు.

ప్రమాదవశాత్తు వ్యాన్‌లో మంటలు



అగ్నిప్రమాదంలో కాలిపోయిన వ్యాన్

కాసిపేట, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కంపెనీ నుంచి కాటారానికి శుక్రవారం రాత్రి సిమెంట్‌లోడ్‌తో వెళ్తున్న ఐచర్ మినీ వ్యాన్ ప్రమాదానికి గురైంది. స్థానికులు, డ్రైవర్ ఆత్రం పాండు తెలిపిన వివరాల ప్రకారం దేవాపూర్ నుంచి సిమెంట్‌లోడ్‌తో వెళ్తుండగా నల్లాలవాగు సమీపంలో ఇంజిన్ నుంచి ఒక్కసారిగా మంటలు చెలరేగినట్లు తెలిపారు. గమనించి లారీని రోడ్డు పక్కకు ఆపి కిందకు దూకానని డ్రైవర్ తెలిపారు. వెంటనే ఓరియంట్ సిమెం ట్ కంపెనీ సేఫ్టీ అధికారులకు సమాచారం ఇవ్వడంతో సకాలంలో స్పందించి మంటలను అదుపులోకి తెచ్చారన్నారు. ఈ ఘటనలో లారీ ఇంజిన్‌తో పాటు 200 సిమెంట్ బ్యాగులు కాలిపోయా యన్నారు. లారీ యజమాని మహారాష్ట్రకు చెందిన వాడు కావడంతో పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయలేదని డ్రైవర్ పాండు తెలిపారు.

హైదరాబాద్ రోడ్డు ప్రమాదం దేవాపూర్ యువకుడి మృతి



హ్రితికేష్(ఫైల్)

కాసిపేట, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): దేవాపూర్ పోలీసు స్టేషన్ ఏరియాకు చెందిన యువకుడు పెద్దపల్లి హ్రితి కేష్(20) శుక్రవారం రాత్రి హైదరాబా ద్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మృతుడి తండ్రి రమేశ్ గతంలో దేవాపూర్ పోలీసు స్టేషన్‌లో రైటర్‌గా పని చేశాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం హ్రితికేష్ హైదరాబాద్‌లోని ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలో బీటెక్ మూడో సంవత్సరం చదువుతున్నాడు. శుక్రవారం కాలేజీ వేడుకల్లో పాల్గొని బైక్‌పై హాస్టల్‌కు తిరిగి వస్తుండగా బైక్ అదుపు తప్పి కిందపడి పోయాడు. ఈ ఘటనలో తలకు బలమైన గాయాలు కావడంతో వెంటనే ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఎదిగిన కొడుకు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమయ్యారు. హ్రితికేష్ తండ్రి రమేశ్ మాట్లాడుతూ తన కొడుకు కేవలం తలకు హెల్మెట్ లేకపోవడం వల్లనే మృతి చెందాడని, వాహనం నడిపేటప్పుడు ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని కోరారు. మృతుడి అంత్యక్రియలను శనివారం దేవాపూర్‌లో నిర్వహించారు.

భిన్న సంస్కృతుల మేళవింపు



ఎస్పీఎం కొలనులో ఛట్ పూజల్లో పాల్గొన్న ఉత్తర భారతీయ మహిళలు(ఫైల్)

- ఎస్పీఎం ఏర్పాటుతో వివిధ రాష్ట్రాల నుంచి ప్రజల రాక

కాగజ్‌నగర్, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): కుమ రంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని కాగజ్‌నగర్ భిన్న సంస్కృతుల మేళవింపుగా మారింది. తెలంగాణ రాష్ట్రంలోని దట్టమైన అడవుల మధ్య ఉన్న కాగజ్‌నగర్ పట్టణంలో దేశ వ్యాప్తంగా వివిధ ప్రాంతాల వాసుకు చెందిన సంస్కృతులు, భాషలు, ఆచరాలతో కాగజ్‌నగర్ వాసులు కలిసి జీవిస్తున్నారు. సిర్పూరుపేప ర్ మిల్స్ స్థాపనతో 1970 నుంచి కాగజ్‌నగ ర్‌కు ఉత్తర్‌ప్రదేశ్, బీహార్, మహారాష్ట్ర, ఒడిశా, పశ్చిమబెంగాల్ వాసులు వచ్చి స్థిరపడ్డారు. . మిల్లులో పని కోసం వచ్చిన వలస ఉద్యోగులు, కూలీల ఎక్కువగా హిందీ, మరాఠీ, ఒడియా, బెంగాళీ, తెలుగు ఇలా అనేక భాషల్లో మాట్లా డుతుంటారు. ఇక్కడ ప్రతి వీధిలో వేరే రాష్ట్రా ల వంటకాలు, భాషాలు, సంప్రదాయాలు కల గలిసి కనిపిస్తాయి. పండుగలు కూడా సమస్త వర్గాల ప్రజలు కలిసి జరుపుకుంటారు. శ్రీరామనవమి, గణేశ్ నవరాత్రులు, దుర్గా పూజ, దీపావళి వేడుకలు ఐక్యంగా నిర్వహి స్తారు. కాగజ్‌నగర్‌లో వేర్వేరు రాష్ట్రాల వారు నిర్వహించే పండుగలను పరిశీలిస్తే ప్రధా నంగా ఉత్తర భారతీయులు ఛట్‌పూజను చేస్తారు. ఈ పూజ కూడా సూర్యభగవానుడికి పూజిస్తారు. రెండు రోజుల పాటు కఠోర దీక్ష చేస్తూ ఇంటిల్లిపాది లోక కల్యాణం కో సం ఈ పూజలు చేస్తారు. రాజస్థాన్‌కు చెందిన వారి గన్ గోర్‌పూజలు చేస్తారు. ఈ పూజలు కూడా శివపార్వతుల ప్రతిమలకు పూజ చేశారు. ఈ పూజలు కూడా శివపార్వతుల కల్యాణ కార్యక్రమం అట్టహా సంగా నిర్వహిస్తారు. అనంత రం ఊరేగింపు తీసి ఘనంగా పెద్దవాగులో శివపార్వతుల ప్రతిమలకు నిమ జ్జనం చేస్తారు. కేరళకు చెందిన ప్రజలు ఈ ప్రాంతంలో ఓనం పండుగను ఘ నంగా ని ర్వహిస్తారు. వల్లివిళంబు, పూకళం కార్యక్ర మాలు ఘనగా నిర్వహిస్తారు. అలాగే సిక్కు కులస్థులు గురునానక్ జయంతి వేడుకలు గురుద్వార్‌లో చేస్తారు. వివిధ కార్యక్రమా లు నిర్వహించిన అనంతరం ప్రసాద కార్యక్ర మాన్ని చేపడుతారు. ఈ కార్యక్రమాలకు కూడా ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరవుతారు. హిందువులు, ముస్లింలు కూడా తమ పండు గలను ఘనంగా నిర్వహిస్తారు. పట్టణంలో టెంపుల్ కాంప్లెక్స్‌లో పలు ఆలయాలు ఉన్నాం యి.. శనిమందిర్, బ్రహ్మంగారి ఆలయం, శ్రీవేం కటేశ్వర, పోచమ్మ ఆలయాలకు ప్రజలు పెద్ద సంఖ్యలో వచ్చి మొక్కులు చెల్లించుకుంటారు.



ముక్కోటి ఏకాదశి సందర్భంగా అమ్మవారి వద్ద దీపాలతో అలంకరణ(ఫైల్)

టైగర్‌జోన్ రద్దు చేయాలి

- ఆదివాసీల సంఘాల ర్యాలీ ● జీవో 49 ఉపసంహరించుకోవాలని డిమాండ్

ఆసిఫాబాద్/ఆసిఫాబాద్‌రూరల్, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): ఆసిఫాబాద్ జిల్లాలో టైగర్‌జో న్‌ను రద్దు చేయాలని టైగర్ రిజర్వ్ జోన్ పేరుతో తీసుకు వచ్చిన జీవో 49ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఆది వాసీ సంఘాల ఆధ్వర్యంలో శనివారం ర్యాలీ చేపట్టారు. ఈ నిరసన ప్రదర్శన కుమరం భీం చౌక్ నుంచి ప్రారంభమై అంబేద్కర్‌చౌక్, గాంధీచౌక్, వివేకానందచౌక్‌ల మీదుగా కలెక్టరేట్‌కు చేరుకుంది. అంతకు ముందు తుడుందెబ్బ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. కలెక్టరేట్ ఎదుట జిల్లా రాయి సెంటర్, రాజ్‌గోండ్ సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివాసీల హక్కులను కాపాడాలని టైగర్‌జోన్ ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పది రోజులుగా చేపడుతున్న దీక్షలకు తుడుం దెబ్బ నాయకులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమా నికి జిల్లాలోని అన్ని మండలాల నుంచి ఆదివాసీ సంఘాల నాయకులు, ఆదివా సీలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. ఎమ్మెల్యే కోవ లక్ష్మి, మాజీ ఎంపీ సోయం బాపురావు, మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు కొట్నాక విజయ్‌కుమార్ మాట్లాడు తూ ఆదివాసీలను అడవుల నుంచి పంపించేం దుకు ప్రభుత్వం కుట్ర పన్నుతుందన్నారు. రాష్ట్రంలో నాగర్‌కర్నూల్, కవ్వాల్ ప్రాంతాలలో టైగర్‌జోన్‌లు ఉన్నాయని చెప్పారు. మళ్లీ ఆసిఫాబాద్‌లో అదనంగా టైగర్‌జోన్ ఎందుకని ప్రశ్నించారు. తుడుందెబ్బ గౌరవ అధ్యక్షులు బుర్స పోచయ్య మాట్లాడుతూ ఆదివాసుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరంకుశ పాలనను అవలంబిస్తున్నాయన్నారు. ఐదో షెడ్యూల్‌లో నివసిస్తున్న ఆదివాసులపై కుట్ర పన్ని వెల్లగొట్టడానికి ప్రయత్ని స్తుందని జీవో 49ని వెంటనే రద్దు చేయాలన్నారు. ఎమ్మెల్యే కోవ లక్ష్మి మాట్లాడుతూ కుమరంభీం స్ఫూర్తితో ఆదివాసీల మనుగడ ప్రశ్నార్థకంగా మారిన జీవో 49పై పోరాటం చేయాలన్నారు. మాజీ ఎంపీ సోయం బాపురావు మాట్లాడుతూ ఆది వాసీలపై జరుగుతున్న అన్యాయలపై త్వరలో రాష్ట్రపతిని కలిసి వివరిస్తామన్నారు. మాజీ ఎమ్మెల్యే కోనప్ప మాట్లా డుతూ టైగర్‌జోన్ ఏర్పడితే ఆదివాసీలకు తీవ్ర అన్యాయం జరుగు తుందన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ టైగర్‌జోన్ జీవోలో అటవీశాఖ అధికారులు 339 గ్రామాల్లో అనుమతులు తీసుకున్నట్లు వెల్లడిం చారని చెప్పారు. ఇది ఆదివాసీలను మోసం చేయడమేనని తెలిపారు. కాగా ఆదివాసీల ధర్నాకు మద్దతు ఇచ్చేందుకు వేదికపైకి బీఆర్ ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ చేరుకున్నారు. దీంతో అప్పటి వరకు వేదికపై ఉన్న మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప బయటికి వెళ్లి పోయారు. కార్యక్రమంలో ఆదివాసీల సంఘం నాయ కులు సిడాం అర్జు, మర్సుకోల సరస్వతి, మోతిరాం, మడావి శ్రీనివాస్, కేశవ రావు, సిడాం శంకర్, పెందూరు ధర్ము తదిత రులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఆదివాసీ సంఘాల నాయకులు

రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి సాధించాలి



ప్రతిజ్ఞ చేస్తున్న జీఎం శ్రీనివాస్, ఉద్యోగులు

శ్రీరాంపూర్, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగులు రక్షణ తో కూడిన బొగ్గు ఉత్పత్తి సాధించాలని శ్రీరాంపూర్ ఏరియా జీఎం ఎం శ్రీనివాస్ అన్నారు. ఎస్ఆర్‌పీ 3 గనిపై శనివారం రక్షణపై నిర్వహించిన అవగాహన సదస్సులో జీఎం మాట్లాడారు. ప్రతి యేడాది జూన్ నెలలో సింగరేణి సంస్థలో ఏదో ఒకచోట ప్రమాదాలు జరుగుతూ కార్మికులు మరణిస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఫాటల్ ఫ్రీ జూన్-ప్రత్యేక భద్రత అవగాహన' అనే అంశంపై మూడేళ్లుగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఉద్యోగుల్లో రక్షణపై అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ఉద్యోగులను కాపాడుకోవడం సంస్థ బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. రక్షణతో పాటు నిర్దేశిత బొగ్గు ఉత్పత్తిని సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా రక్షణ సూత్రాలు పాటిస్తామని ఉద్యోగుల చేత జీఎం శ్రీనివాస్ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎస్ఆర్‌పీ గ్రూప్ ఏజెంట్ వెంకటేశ్వర్లు, గ్రూప్ ఇంజనీర్ సాంబశివరావు, ఏరియా రక్షణాధికారి విజయ్‌కుమార్, ఎస్ఆర్‌పీ 3 గని మేనేజర్ వెంకట్రావు, గని రక్షణాధికారి మహేందర్, సంక్షేమాధికారి సాధన్, ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి మురళీ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

రోస్టర్‌ను అనుసరించి పదోన్నతులు

శ్రీరాంపూర్, (ఆంధ్రజ్యోతి): రోస్టర్‌ను అనుసరించి ఉద్యో గులకు పదోన్నతులు కల్పిస్తా మని జీఎం ఎం శ్రీనివాస్ అన్నారు. ఎస్టీ రోస్టర్ రిజిష్టర్ వెరిఫికేషన్(కార్పొరేట్) సభ్యులు శనివారం శ్రీరాంపూర్ ఏరియాలో పర్యటించారు. అనంతరం జీఎంతో సమావేశమయ్యారు. ఏరియాలో పనిచేస్తున్న ఎస్టీ ఉద్యోగుల రోస్టర్ రిజిస్టర్లను వారు తనిఖీ చేశారు. అనంతరం ఖాళీల భర్తీ, పదోన్నతులకు సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేసి, పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డీజీఎం(పర్సనల్) అరవిందరావు, వెరిఫికేషన్ కమిటీ సభ్యులు భాస్కర్ రావు, నాగేశ్వర్ రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ పంతుల నాయక్, ఎస్ టీ లైజన్ అధికారి గుండేరావు, ఏరియా అధికారి మోహన్, ఏరియా కార్యదర్శి రాజు నాయక్, ఉపాధ్యక్షుడు హాస్సేన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



గని మేనేజర్‌కు సన్మానం



పూలమొక్క అందజేస్తున్న నాయకులు

శ్రీరాంపూర్, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): శ్రీరాంపూర్‌లోని ఎస్ఆర్‌పీ 1 గని మేనేజర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఆత్మారాం సహానిని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం(టీబీజీకేఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి శనివారం సన్మానించారు. శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా పూలమొక్క అందజే శారు. కార్మిక సమస్యల పరిష్కారంలో సహకరించాలని, యూని యన్ పక్షాన తమ సహకారం ఉంటుందని తెలిపారు. కార్యక్రమం లో యూనియన్ నాయకులు బత్తుల రాజేశం, మేడం తిరుపతి, పెళ్లి రవీందర్, కురుమ వికాస్, ఐద తిరుపతిరావు, సముద్రాల అన్వేష్, తదితరులు పాల్గొన్నారు.

ఇరు వర్గాలపై కేసు నమోదు

నెన్నెల, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): రెవె న్యూ సదస్సులో గొడవపడి న రెండు వర్గా ల నాయకులపై శనివారం కేసులు నమో దు చేసినట్లు ఎస్సై ప్రసాద్ తెలిపారు. జెండావెంకటాపూర్‌లో శుక్రవారం నిర్వహిం చిన రెవెన్యూ సదస్సులో కాంగ్రెస్ పార్టీకి చెందిన రెండు వర్గాల నాయకులు ఇంది రమ్మ ఇళ్ల మంజూరులో అవకతవకలు జరి గాయంటూ పరస్పరం దాడి చేసుకున్నారు. కుర్చీలతో కొట్టుకోవడంతో ఒకరు గాయ పడ్డారు. ఇరువర్గాల ఫిర్యాదు మేరకు గోగు సుధాకర్, తిరుపతి, బండారి రవిపై కేసు నమోదు చేశామని ఎస్సై చెప్పారు.

దాడి చేసిన వ్యక్తిపై కేసు

నెన్నెల, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): నం దులపల్లి గ్రామానికి చెందిన బోర్లకుంట రవిపై శనివారం కేసు నమోదు చేసి నట్లు ఎస్సై ప్రసాద్ తెలిపారు. పొరుగున ఉండే దుర్గం చంద్రయ్యతో ఇంటి హద్దుల విషయంలో గొడవ జరిగిందన్నారు. ఇంటి హద్దులు ఎందుకు జరిపావని అడిగినం దుకు చంద్రయ్యపై రవి కర్రతో దాడి చేసి గాయపరిచాడని పేర్కొన్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

ఎక్కడి చెత్త అక్కడే...

మురుగు కాలువల్లో పేరుకుపోయిన చెత్తా, చెదారం

భీమారం, జూన్ 7 (ఆంధ్రజ్యోతి) : పల్లెల్లో పారిశుధ్యం లోపించి అస్తవ్యస్తంగా మారాయి. వీధుల్లో ఎక్కడికక్కడే చెత్తా, చెదారం పెరుగుతున్నా పట్టించుకునే వారే కరువయ్యారు. చెత్త పేరుకుపోయి డ్రైనేజీల్లో మురుగునీరు పేరుకుపోయి దోమలు వృద్ధి చెందుతున్నాయి. దీంతో ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నాయి. మండలంలోని కొత్తపల్లి, ఎల్కేశ్వరం, మద్దికల్, ఆరేపల్లి, పోలంపల్లి, భీమారం, బూరుగుపల్లి, నర్సింగాపూర్, కాజీపల్లి, దాంపూర్, ధర్మారం గ్రామ పంచాయతీల్లో పారిశుధ్యం లోపించింది. గ్రామాల్లోని మురికి కాలువల్లో మురుగు నీరు పేరుకు పోయింది. గ్రామాల్లో ప్రత్యేకాధికారుల పాలన వచ్చి ఏడాది దాటినా సమస్యలు పరిష్కారం కావడం లేదని గ్రా మస్థులు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి గ్రామాల్లో పారిశుధ్య పనులను ముమ్మరంగా నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రతి విద్యార్థి పాఠశాలకు రావాలి

జన్నారం, జూన్7 (ఆంధ్రజ్యోతి): ప్రతి విద్యార్థి ఆశ్రమపాఠశాలకు వచ్చే విధంగా చూడాలని ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్ శివరాజన్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఆశ్రమ పాఠశాలలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కుష్బు గుప్తా ఆదేశాల మేరకు ఈ నెల 19 వరకు గిరిజన ఆశ్రమ పాఠశాల పరిధిలో గల విద్యార్థుల ఇంటి వద్దకు వెళ్లి సర్వే జరుపాలని జరిపి ఆశ్రమ పాఠశాలలో చేరే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అధికారి జీవరత్నం, ఎస్ఆర్పీలు రఘునాథన్, ఉపాధ్యాయులు రాజారాం, పాల్గొన్నారు.

బీజేపీ మండలాధ్యక్షుడికి సన్మానం

దండేపల్లి, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): బీజేపీ మండల అధ్యక్షుడుగా ఎన్నికైన కన్నెపల్లి గ్రామానికి చెందిన బందెల రవి గౌడ్‌ను పార్టీ నాయకులు శాలువాతో ఘనంగా సత్కరించారు. మండలంలోని మేదరిపేటలో శనివారం బీజేపీ శ్రేణులు పత్తిపాక సంతోష్, గోపతి రాజయ్య, ఎంబడి సురేందర్, పిట్టల అశోక్, నలిమెల మహేష్‌లు నూతనంగా అధ్యక్షుడు రవి గౌడ్‌ని సన్మానించారు. పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లాలని ఈ సందర్భంగా వారు సూచించారు.

పాఠ్యపుస్తకాలు సిద్ధం

- ఎంఆర్‌సీ నుంచి పాఠశాలలకు చేరవేత
- బడులు పునఃప్రారంభం రోజే అందించేలా చర్యలు

నెన్నెల, జూన్ 7 (ఆంధ్రజ్యోతి) : వేసవి సెలవుల అనంతరం ప్రభుత్వ పాఠశాలల్లో బోధనకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఉండేందుకు అధికారులు ముందస్తు చర్యలు చేపడుతున్నారు. పాఠశాలల పునఃప్రారంభం రోజే పిల్లలకు పాఠ్యపుస్తకాలు, యునిఫాంలు అందజేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. జిల్లా కేంద్రం నుంచి మండల విద్యా వనరుల కేంద్రంలోని గోదాంలకు మేలోనే టెక్స్ట్‌బుక్స్ చేరుకున్నాయి. వాటిని గ్రామాల వారిగా బడులకు పంపిస్తున్నారు. మొదటి రోజు నుంచే పిల్లలకు పుస్తకాలు, యునిఫాంలు ఇచ్చేందుకు అన్ని రెడీగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ సారి స్కూల్ యునిఫాంల తయారీ బాధ్యతలు మహిళా సంఘాలకు అప్పగించగా, కుట్టుపని పూర్తి చేసిన డ్రెస్సులను పాఠశాలలకు చేర్చే పనిలో అధికారులున్నారు. ఇప్పటికే 95శాతం పుస్తకాలు చేర్చడం, దాదాపుగా దుస్తుల తయారీ పూర్తయిందని అధికారులు పేర్కొన్నారు.

● మొదటి రోజే బ్యాగు నిండా పుస్తకాలు

గతంలో త్రైమాసిక పరీక్షల సమయానికి కూడా అన్ని పుస్తకాలు వచ్చేవి కావు. సీనియర్ల పాత పుస్తకాలతో సర్దుకునే పరిస్థితి ఉండేది. కానీ ఈ సారి అందుకు భిన్నంగా మొదటిరోజునే బ్యాగు నిండా పాఠ్య పుస్తకాలు, నోటు బుక్కులు అందజేసే ఏర్పాట్లు చేశారు. మేనెలలోనే మండల కేంద్రాలకు పాఠ్య పుస్తకాలు చేరుకోగా, ఇండెంట్ అధారంగా గ్రామాల వారిగా పుస్తకాలను పంపించారు. జిల్లాలో 860 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా వాటిలో 58,033 మంది పిల్లలు చదువుకుంటున్నారు. వారికి 3,07,390 పుస్తకాలు అవసరంగా గుర్తించారు. ఇప్పటికీ 2,93,570 పాఠ్య పుస్తకాలు పాఠశాలలకు చేరుకున్నాయి. 13,820 పుస్తకాలు మాత్రమే ఇంకా రావాల్సి ఉంది. ఈ సారి ఐదవ తరగతి వరకు చదువుకునే పిల్లలకు టెక్స్ట్‌బుక్స్‌తో పాటు నోటుబుక్కులు కూడా అందజేయనున్నారు. గ్రామీ ణ ప్రాంత విద్యార్థులకు అర్థమయ్యే విదంగా ఓ వైపు తెలుగు, మరోవైపు ఇంగ్లీషులో పాఠాలను ముద్రించిన బైలింగ్వల్ పుస్తకాలు ఈసారి కొత్తగా ఇవ్వనున్నారు. పుస్తకాలపై సీరియల్ నంబరు, క్యూఆర్ కోడ్‌తో ముద్రించి ఇస్తున్నారు. దాన్ని స్కాన్ చేస్తే జిల్లా, మండలం, పాఠశాల వివరాలన్నీ తెలుస్తాయి. ఈ విధానంతో ప్రభుత్వ పాఠ్యపుస్తకాలు పక్కదారి పట్టకుండా ఉంటాయని అధికారులు చెప్పారు.



పంపిణీకి సిద్ధంగా ఉన్న పాఠ్యపుస్తకాలు

గ్రంథలాయాలకు కూడా..

పిల్లలకు చిన్ననాటి నుంచే పుస్తకాలు చదివే అలవాటు చేయాలనే లక్ష్యంతో బడుల్లో ఏర్పాటు చేసిన గ్రంథాలయాలకు కూడా విరివిగా పుస్తకాలు రానున్నాయి. 2023లో ఎంపిక చేసిన పాఠశాలల్లో లైబ్రరీలు ఏర్పాటు చేయగా, 2025-26 విద్యాసంవత్సరానికి గాను సమ గ్రశిక్ష అభియాన్ ద్వారా పుస్తకాలు సరపరా చేస్తు న్నారు. రంగుల బొమ్మల పుస్తకాలు, నీతి కథలు, బాలసాహి త్యం పుస్తకాలు గ్రంథాలయాల్లో ఉంటాయి. పుస్తకాలు చదవడం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత తో పాటు, అభ్యసన సామర్థ్యాలు మెరుగుపడతాయని టీచర్లు పేర్కొంటున్నారు. పిల్లలను స్వతంత్ర పాఠకు లుగా తీర్చిది ద్దేందుకు లైబ్రరీలు తోడ్పడుతాయని అంటున్నారు.



పాఠశాల సిబ్బందికి యునిఫాంలు అందజేస్తున్న నెన్నెల ఎంఈవో చంద్రశేఖర్‌రెడ్డి

● రెండు జతల యునిఫాంలు..

సర్కారు బడుల్లో చదువుకునే ఒక్కో విద్యార్థికి ఉచి తంగా రెండు జతల యునిఫాంలు ఇవ్వనున్నారు. యు నిఫాంల తయారీని మహిళా స్వయం సహాయక సంఘాలకు అప్పగించారు. డ్రెస్‌ల తయారీ కోసం టైలరింగ్ పని వచ్చిన మహిళలకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. వస్త్రం సరఫరా చేసి కుట్టడానికి చార్జీగా ఒక్కో డ్రెస్‌కు రూ. 75 చొప్పున చెల్లిస్తున్నారు. డ్రెస్‌లు పాఠశాలలకు చేర్చి పంపిణీకి సిద్ధంగా ఉంచారు. 1 నుంచి 5వ తగతి బాలుర కు చొక్కా, నిక్కరు, 6 నుంచి 10వ తరగతి బాలురకు షర్టు ప్యాంటు, 1నుంచి 3వ తరగతి బాలికలకు షర్టు లాంగ్‌ఫ్రాక్, 4నుంచి 5వ తర గతి బాలికలకు షర్టు, స్కర్టు, 6వతరగతి నుంచి పదో తరగతి బాలికలకు పంజాబి డ్రెస్‌లు ఇవ్వనున్నారు.

మొదటి రోజే అందజేస్తాం

-యాదయ్య, జిల్లా విద్యాధికారి

పాఠశాలలు పునః ప్రారంభం రోజే పిల్లలకు పాఠ్య పుస్తకాలు, యునిఫామ్‌లు అందజేస్తాం. 95.50శాతం పాఠ్యపుస్తకాలు జిల్లాకు వచ్చాయి. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలకు 3,07,390 పాఠ్యపుస్తకాలు అవసరం కాగా 2,93,570 పాఠశాలలకు చేర్చాం. మండల కేంద్రాల్లోని విద్యా వనరుల కేంద్రాల్లో నిల్వ ఉన్న పుస్తకాలను ఎం ఈవోలు పాఠశాలల వారిగా పంపిణీ పూర్తి చేశారు. కొన్ని పుస్తకాలు రావాల్సి ఉంది వాటిని బడులు ప్రారం భం కాకముందే పంపిస్తాం. ఈ యేడు పిల్లలు మొదటి రోజు నుంచే కొత్త యునిఫాంలు ధరించి, కొత్త పుస్తకా లతో పాఠశాలకు హాజరుకావచ్చు.



కోర్ట్ కాంప్లెక్స్ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్..

(5వ పేజీ తరువాయి)

ఆదిలాబాద్‌కు వెళ్లాల్సి వస్తోంది. జిల్లా కేంద్రంలో ఫ్యామిలీ కోర్టు ఏర్పాటు చేస్తే ప్రజలకు రవాణా భారం తప్పుతుంది. ఫ్యామిలీ కోర్టుతోపాటు భవిష్యత్తులో మరిన్ని కోర్టులు కూడా వచ్చే అవకాశం ఉంది.

● ఐదు ఎకరాలు కేటాయింపు..

కోర్టు భవనాల సముదాయం ఏర్పాటు చేసేందుకు ప్రస్తుత కలెక్టరేట్ భవనం సమీపంలో ఐదు ఎకరాలను కేటాయించారు. మొదట జిల్లా కేంద్రంలోని భూదాన్ భూముల్లో 5.20 ఎకరాలను కేటాయిస్తూ మున్సిపల్ పాలకవర్గం తీర్మానం చేసింది. ఆ స్థలం అనువుగా లేకపోవడంతో తిరిగి 2014లో జిల్లా కేంద్రంలోని రాముని చెరువు సమీపంలో సర్వే నెంబరు 406లో అధికారుల నివాసాల కోసం 1.34 ఎకరాలు, కోర్టుల సముదాయం కోసం 4.30 ఎకాలను కేటాయించారు. అయితే సదరు భూములు భవనాల నిర్మాణాలకు యోగ్యం కా దనే కారణంతో టెండర్లు కూడా పూర్తయ్యాక రద్దు చేశారు. అనంతరం 2017లో నస్పూర్ శివారు సర్వే నెంబరు 42లో ఐదెకరాలు కేటాయించగా, అందులోనే కోర్టు కాంప్లెక్స్ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ వచ్చింది.

హర్షించదగ్గ విషయం..

బండవరపు జగన్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు



జిల్లా కేంద్రంలో అన్ని రకాల న్యాయ సేవలు ప్రజలకు అందుతున్నప్పటికీ ఇంతకాలం శాశ్వత భవనం లేక కొంత మేర ఇబ్బందులు పడక తప్ప లేదు. తెలంగాణ ప్రభుత్వం కోర్టు కాంప్లెక్స్ నిర్మాణానికి పరిపాలనా అనుమతులు మంజూరు చేయడం హర్షించదగ్గ విషయం. ప్రజలకు ఒకే చోట అన్ని రకాల న్యాయ సేవలు అందే అవకాశం ఉంటుంది.

అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్



మాట్లాడుతున్న ఎంసీపీఐయు నాయకులు

బెల్లంపల్లి, జూన్7 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల సమయంలో ప్రజలకు అబద్ధపు హామీలు ప్రకటిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని ఎంసీపీఐయూ పార్టీ జిల్లా సహాయక కార్యదర్శి పసులేటి వెంకటేశ్ అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీలతో పాటు ఇతర హామీలను నెరవేరుస్తామని అధికారంలోకి వచ్చాక ప్రజలను మోసం చేసిందన్నారు. ప్రజలు కాంగ్రెస్ పూరిత హామీలను నమ్మి ఓటెశారన్నారు. ప్రభుత్వం ఏర్పడి రెండేళ్ల కాలం దగ్గరికి వస్తున్నా ఇప్పటి వరకు వికలాంగులకు, వృద్ధులకు పించన్ పెంచకపోవడం సిగ్గుచేటన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం కొన్ని పథకాలను తీసుకవచ్చి మధ్యలోనే నిలిపి వేస్తుందని దీనితో సామాన్య మధ్య తరగతి ప్రజలకు సంక్షేమ పథకాలు దూరమవుతున్నాయన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే ఎంసీపీఐయు పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సబ్బని రాజశేఖర్, రాజుకుమార్, ఆకాశ్, దుర్గం లక్ష్మిలు పాల్గొన్నారు.

బీజేపీ మండల కమిటీ ఎన్నిక



నూతనంగా ఎన్నికైన వారితో బీజేపీ నాయకులు

చెన్నూరు, జూన్ 7 (ఆంధ్రజ్యోతి) : బీజేపీ మండల అధ్యక్షుడు రాజశేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో కిష్టంపేట గ్రామంలో శనివారం బీజేపీ మండల కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్ హాజరై మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలన్నారు. నూతనంగా నియామకమైన వారు బీజేపీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. నాయకులు పాల్గొన్నారు.

జైపూర్ : మండల కేంద్రంలో శనివారం భారతీయ జనతా పార్టీ మండల నూతన కమిటీని ఎన్నుకున్నట్లు బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్, బీజేపీ మండల అధ్యక్షుడు దూట రాజ్‌కుమార్ పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ బీజేపీని బలోపేతం చేయడానికి నూతన కమిటీని ఎన్నుకున్నామన్నారు. ప్రధాన కార్యదర్శులుగా వేముల తిరుపతిగౌడ్, చేగొండ శ్రీనివాస్, రామగిరి రాము, మండల ఉపాధ్యక్షులుగా రమేష్‌గౌడ్, గణేష్, కుమారస్వామి, లవ్‌కుమార్, కార్యదర్శులుగా చంద్రమౌళి, మునీధర్‌రెడ్డి, రజిత, రమాదేవి, మండల కోశాధికారిగా శ్రీకాంత్‌ను ఎన్నుకున్నట్లు తెలిపారు.

భీమిని: మండలంలోని బిట్టూరుపల్లి గ్రామంలో శనివారం పార్టీ మండల అధ్యక్షుడు కొంక సత్యనారాయణ అధ్యక్షతన మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ రాచర్ల సంతోష్ హాజరు కాగా ఆయన ఆధ్వర్యంలో మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల ప్రధాన కార్య దర్శులుగా ఇప్పకాయల వెంకటే శం, పోతురాజుల శంకర్, ఉపాధ్యక్షులుగా బత్తిని రమేష్‌గౌడ్, ముత్యం పురుషోత్తంగౌడ్, గట్టు నరేష్‌గౌడ్, కొంక శ్రీనివాస్, మండల కార్యదర్శులుగా పొట్లపల్లి శేఖర్, తన్నీరు పోషణ, ఇందూరి ప్రసాద్, మండల రజితలను ఎన్నుకున్నారు. ఎన్నికైన వారికి నియామక పత్రాలను అందించారు.

భీమారం : మండల బీజేపీ నూతన కమిటీని శనివారం బీజేపీ జిల్లా నాయకులు నాగేశ్వర్‌రావు, దుర్గం అశోక్‌ల ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. నూతన ఉపాధ్యక్షులుగా కొమ్ము దుషాంత్ యాదవ్, సెగ్గం మల్లేష్, దుర్గం కత్తెరసాల, ఆకుదారి శంకర్, ప్రధాన కార్యదర్శులుగా మాడెం శ్రీనివాస్, వేల్పుల రాజేష్ యాదవ్, కార్యదర్శులుగా సమ్మయ్యగౌడ్, సుధాకర్ రెడ్డి, శ్యామల, మధునక్క, కోశాధికారిగా కొమురయ్యలను ఎన్నుకున్నారు మండల అధ్యక్షుడు బోర్లకుంట శంకర్, నాయకులు నాగభూషణ్, సురేష్, కుమార్ యాదవ్, సతీష్, జనార్ధన్, విజయ, స్వరూప పాల్గొన్నారు.

ఘనంగా శ్రీరామ పట్టాభిషేకం



సీతారామ పట్టాభిషేకంలో పాత్రదారులు

జైపూర్, జూన్ 7 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలో శనివారం శ్రీరామ పట్టాభిషేకాన్ని ఘనంగా నిర్వహించారు. ఐదు రోజుల పాటు నిర్వహించిన చిరుతల రామాయణంలో పాత్రదారులను ఘనంగా సన్మానించారు. మూడు సంవత్సరాల క్రితం పట్టాభిషేకం చేయగా, ఇప్పుడు మరో పట్టాభిషేకం చేసినట్లు గ్రామ పెద్ద అరవిందరావు పేర్కొన్నారు.

భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు

బెల్లంపల్లి, జూన్7 (ఆంధ్రజ్యోతి), త్యాగానికి ప్రతీకైన బక్రీదు పర్వదిన వేడుకలు శనివారం పట్టణంలో ఘనంగా జరిగాయి. ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో వేడుకలను నిర్వహించుకున్నారు. మసీదులు, ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

మంచిర్యాలక్రైం: మంచిర్యాల పట్టణంలో బక్రీదు సందర్భంగా ముస్లిం సోదరులకు కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు తూముల నరేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పూదరి తిరుపతి, మాజీ కౌన్సిలర్లు మజీద్, జోగుల సదానందం, నాయకులు రమేశ్‌నాయక్, తోట సత్యనారాయణ, ఖదీర్, గొంగల శంకర్ పాల్గొన్నారు.

రామకృష్ణాపూర్: పట్టణంలోని పాతపోలీసు స్టేషన్ ఆవరణలో శనివారం బక్రీదు పండగను ముస్లింలు ఘనంగా నిర్వహించుకున్నారు. ముస్లిం మైనార్టీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ మాట్లాడారు. పట్టణ ఎస్ఐ రాజశేఖర్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పల్లె రాజు, నాయకులు ముస్లింలకు శుభాకాంక్షలు తెలియజేశారు. మత పెద్దలు యాకూబ్ అలీ, అక్బర్ అలీ, ఎండీ సలీం పాల్గొన్నారు.

దండేపల్లి: మండలం పలు గ్రామాల్లో ఈద్గా వద్ద శనివారం బక్రీద్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈద్గా, మసీద్‌లలో ప్రార్థనలు చేశారు. అనంతరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఎస్సై తహసీనోద్దీన్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించి ఎస్సై పర్యవేక్షించారు.





చెన్నూర్‌లో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు.. రామక్రిష్ణాపూర్‌లో బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుతున్న ఎస్ఐ రాజశేఖర్

చెన్నూరు : చెన్నూరు పట్టణంలో, మండలంలో శనివారం ముస్లింలు బక్రీద్ పండగను ఘనంగా జరుపుకున్నారు. మసీదులకు, దర్గాలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చెన్నూరు పట్టణ సీఐ దేవేందర్‌రావు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

జైపూర్ : మండలంలోని ఇందారం, జైపూర్, టేకుమట్ల, శివ్వారంలో బక్రీద్ పండగను ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

లక్షెట్టిపేట: పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో బక్రిద్ వేడుకను శనివారం ముస్లింలు ఘణంగా జరుపుకున్నారు. వేకువజాముననే లేచి కొత్త బట్టలు ధరించి కుటుంబ సభ్యులతో కలిసి సమీపంలోని ఈద్గా, మసీదులకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు చేసారు. అనంతరం ఆయా గ్రామాల్లోని ఖబ్రస్తాన్‌లకు చేరుకుని మృతి చెందిన కుటుంబ సభ్యుల సమాదువల వద్ద పుష్పగుచ్చాలు వేసి నివాళులర్పించారు. స్థానిక నాయ కులు ఈద్గా, దర్గా, మసీదుల వద్ద ముస్లింలకు బక్రిద్ శుభాకాంక్షలు తెలిపారు.

జన్నారం: బక్రీదు పర్వదినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ మండల అధ్యక్షులు ముజాఫర్ అలీ, నాయకులు సయ్యద్ ఫసీయుల్లా, బీఆర్ఎస్ నాయకులు మున్వర్ అలీ, ఫజల్‌ఖాన్‌లకు మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు. మాజీ జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్ శుభకాంక్షలు తెలిపారు.

మందమర్రిరూరల్ : మండలంలో బక్రీద్ పండగను సారంగపల్లి, తుర్కపల్లి గ్రామాల్లో ముస్లింలు ఘనంగా నిర్వహించారు. దర్గాలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఫిరోజ్, నజీరొద్దీన్ పాల్గొన్నారు.

విద్యార్థినికి సన్మానం



విద్యార్థినిని సన్మానిస్తున్న వికాస తరంగిణి సభ్యులు

చెన్నూరు, జూన్ 7 (ఆంధ్రజ్యోతి) : చెన్నూరు పట్టణానికి చెందిన రేవెల్లి కీర్తన అనే విద్యార్థిని ఎన్ఐడీ (నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డ్రాయింగ్)లో జాతీయ స్థాయిలో ర్యాంకు సాధించిన సందర్భంగా శనివారం వికాస తరంగిణి విశ్వ బ్రహ్మణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో సన్మానించారు. చెన్నూరుకు చెందిన కీర్తన గొప్ప విజయం సాధించడంతో ఎంతో గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని నానమ్మ తారాబాయి, తల్లిదండ్రులు రేవెల్లి రాజేష్, పద్మజ, విశ్వబ్రాహ్మణ పురోహిత సంఘం జిల్లా అధ్యక్షుడు ఏలేశ్వరం రమేష్‌చారి, వికాస తరగింగిణి శాఖ అధ్యక్షుడు రవీందర్‌గౌడ్, శ్రీనివాసచార్యులు,మహాలక్ష్మీ దంపతులు, నాగరాజు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

బెల్లంపల్లి, జూన్7(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య బోధన ఉంటుందని తల్లిదం డ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్చాలని కోరుతూ శనివారం టీఎస్‌యుటీఎఫ్ ఆధ్వర్యంలో ప్రచార జాత నిర్వహించారు. టీఎస్‌యుటీ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజవేణు మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యతో పాటు విశాలమైన తరగతి గదులు, ఆట స్థలాలు ఉన్నాయని సూచించారు. ఉపాధ్యాయులు లక్ష్మీ, స్వర్ణలత, వసంత, తిరుపతిలు పాల్గొన్నారు.

లక్షెట్టిపేట: లక్షెట్టిపేట మండలం కొత్తపేట గ్రామంలో జెండ వెంకటాపూర్ ప్రభుత్వ పాఠశాల ఆధ్వర్యంలో శనివారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయులు గ్రామంలో పర్యటిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో బడీడు పిల్లలను చేర్పించాలని పిల్లల తల్లితండ్రులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాఠశాలల పనితీరుపై అంతే కాకుండా విద్యార్థులకు ప్రభుత్వం అందజేస్తున్న వసతులను వివరించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్గాప్రసాద్, సతీష్, జ్యోతిర్మయి, సీఆర్‌పి ప్రణీత్ ఉన్నారు.

దండేపల్లి: ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందని, బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కోరారు. ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమంలో బాగంగా శనివారం దండేపల్లి మండలం కాసిపేటలో వెల్గనూర్ పాఠశాల ఉపాధ్యాయులు బడిబాట ర్యాలీ నిర్వహించారు. ఉపాధ్యాయులు రాజన్న, వెంకటమల్లు, వేణుగోపాల్ పాల్గొన్నారు.



లక్షెట్టిపేటలో బడిబాట కార్యక్రమంలో ఉపాధ్యాయులు

మందమర్రిరూరల్: మండలంలోని పొన్నారం ప్రభుత్వ పాఠశాల, ఎంఈవో దత్తుమూర్తి ఆధ్వర్యంలో శనివారం ఆదిల్‌పేట గ్రామంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఎంఈవో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, ఉచిత భోజనం, పుస్తకాలు అందిస్తామని తెలిపారు. ఇన్‌చార్జీ హెచ్ఎం శ్రీనివాస్, సీఆర్‌పీ రాంచందర్ పాల్గొన్నారు.

తాండూర్: మండలంలోని బోయపల్లి గ్రామంలో శనివారం బడిబాట కార్యక్రమాన్ని ఎంఈవో మల్లేశం నిర్వహించారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలన్నారు.

గూడెంలో భక్తుల పూజలు

దండేపల్లి, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): దండేపల్లి మండలం గూడెం శ్రీ రామా సహిత సత్యనారాయణస్వామి దేవస్థానంలో శనివారం వందలాది మంది భక్తులు సత్యదేవుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు గావించారు. ఈనెల 12 నుంచి విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో వేసవి సెలవులు ముగిస్తున్నందున భక్తులు వారి పిల్లలతో కలిసి కుటుంబసమేతంగా గూడెం తరలివచ్చారు. స్వాములను దర్శించుకోవడమే కాకుండా సత్యనారాయణస్వామి సామూహిక వత్రాలతో పాటు స్వామి ప్రధానాలయంలో సత్యదేవుడిని దర్శించుకోని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

క్షేత్ర స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలి

నెన్నెల, జూన్ 7 (ఆంధ్రజ్యోతి) : భారతీయ జనతా పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పట్టివెంకటకృష్ణ అన్నారు. మండల అధ్యక్షుడు అంగిళి శేఖర్ అధ్యక్షతన శనివారం నెన్నెలలో మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి కేంద్ర ప్రభుత్వం 11 ఏళ్లుగా సాధించిన విజయాలు, అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు. ఈ సందర్భంగా మండల కమిటీలో పలువురిని కొత్తగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్య దర్శులుగా లింగంపల్లి మహేష్, రత్న అరుణ్, ఉపాధ్యక్షులుగా గడ్డం శ్రీనివాస్‌గౌడ్, సతీష్, సాయి కిరణ్, రాజేందర్, కార్యదర్శులుగా వెంకటేష్, కోట సమ్మయ్య, డీ రాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఐఐటీ, నీట్ ప్రవేశ పరీక్షల్లో రాణించిన విద్యార్థులు

బెల్లంపల్లి, జూన్7 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఐఐటీ నీట్ ఫౌండేషన్ ప్రవేశ పరీక్షల్లో బెల్లంపల్లి సీఓఈ 15మంది విద్యార్థులు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ విజయ్‌సాగర్ తెలిపారు. ఐఐటీ, నీట్‌ఫౌండేషన్ ప్రవేశ పరీక్షలకు 15 మంది విద్యార్థులు ఎంపికవడం గొప్ప విషయం అన్నారు. ఎంపికైన విద్యార్థుల్లో శోభిత్, సిదార్థ, సాయి సృజన్, నవనీత్, అక్షిత్, శ్రావణ్, రుతిక్, కార్తిక్, రుషికేష్, ఉషాకిరణ్, వరప్రసాద్, పూనం చందర్, కార్తీక్‌లు ఎంపికవడంతో పిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు.

ఏరియా ఆసుపత్రిలో మందుల కొరత నివారించాలి

గోదావరిఖని, జూన్ 7(ఆంధ్రజ్యోతి): సింగరేణి వ్యాప్తంగా అన్నీ ఆసుపత్రుల్లో మందుల కొరత ఉన్నదని, చాలా చోట్ల డాక్టర్లు, పారా మెడికల్ సిబ్బంది పోస్టులు ఖాళీగా ఉన్నాయని సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ నాయకులు ఆరోపించారు. శనివారం స్థానిక సింగరేణి ఏరియా ఆసుపత్రిని ఏఐటీయూసీ ప్రతినిధి బృందం సందర్శించింది.



కోర్ట్ కాంప్లెక్స్ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్..



- రూ. 81 కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం
- కలెక్టరేట్ సమీపంలో ఐదెకరాల స్థలం కేటాయింపు
- ఒకే సముదాయంలో అన్ని కోర్టుల ఏర్పాటు
- ముగిసిన టెండర్ల ప్రక్రియ



ప్రైవేటు భవనంలో కొనసాగుతున్న కోర్టు కాంప్లెక్స్

మంచిర్యాల, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రం లో కోర్టుల భవన సముదాయ నిర్మాణానికి ఎట్టకేలకు మోక్షం లభించింది. 'న్యాయ నిర్మాణ ప్లాన్' కింద రాష్ట్ర వ్యాప్తంగా 12 జిల్లాలకు కోర్టు కాంప్లెక్స్‌లకు గ్రీన్ సిగ్న ల్ లభించగా, అందులో మంచిర్యాల జిల్లా సైతం ఉం ది. ఈ మేరకు ఒక్కో జిల్లాకు 10+2 ప్రాతిపదికన రూ. 81 కోట్లను ప్రభుత్వం మంజూరు చేస్తూ జీవో ఆ ర్టీ నంబర్ 597 ద్వారా పరిపాలన అనుమతులు జారీ చేసింది. కోర్టు కాంప్లెక్స్ నిర్మించడానికి టెండర్లను సై తం ఆహ్వానించగా, ఆ ప్రక్రియ పూర్తికాగానే పనులు ప్రారంభమయ్యే అవకాశాలు ఉన్నాయి. మంచిర్యాలలో వివిధ కోర్టులు ఏర్పడి సుమారు 17 ఏళ్లు గడుస్తున్నా శాశ్వత భవనాలు లేక ఇంతకాలం ఇబ్బందులు తప్ప లేదు. ఉట్నూరులో ఉన్న మొబైల్ కోర్టును 2005 ఏప్రి ల్ 7న జూనియర్ సివిల్ జడ్జి కం జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు మార్పు చేస్తూ మంచిర్యాలకు తరలించగా, క్రమంగా కోర్టుల సంఖ్య పెరుగుతూ వచ్చింది.

తొమ్మిది కోర్టుల ద్వారా న్యాయ సేవలు...

ప్రస్తుతం జిల్లా కేంద్రంలో వివిధ స్థాయిల్లోని తొమ్మి ది కోర్టుల ద్వారా ప్రజలకు న్యాయ సేవలు అందుతు న్నాయి. జిల్లా జడ్జి కోర్టుతోపాటు అదనపు జిల్లా జడ్జి కోర్టు, ఒక సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, అడిషనల్ సీని యర్ సివిల్ జడ్జి కోర్టు, మూడు జూనియర్ సివిల్ జ డ్జి కోర్టులు, పోక్సో కోర్టు, జువైనల్ జస్టిస్ బోర్డ్ ద్వారా ప్రజలకు న్యాయ సేవలు పొందుతున్నారు. వీటితోపా టు బెల్లంపల్లి, చెన్నూరు, లక్షెట్టిపేటలోనూ న్యాయ సే వలు అందుతుండగా, మందమర్రిలోనూ మరో కోర్టు ప్రారంభానికి సన్నాహాలు చేస్తున్నారు. ఇదిలా ఉండగా జిల్లా కేంద్రంలో ఉన్న కోర్టులన్నీ ప్రస్తుతం అద్దె భవ నాల్లో వేర్వేరు ప్రదేశాల్లో కొనసాగుతుండటంతో కొంత మేర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ప్రస్తుతం కోర్టుల భవనాలు జాతీయ రహదారికి ఇరువైపులా ఉండటం తో రోడ్డు దాటే సమయంలో కక్షిదారులు, న్యాయవాదు లు ఇబ్బందులు పడుతున్నారు.

ఫ్యామిలీ కోర్టు ఏర్పాటుకూ అవకాశం...

జిల్లాకు కోర్టు కాంప్లెక్స్ మంజూరైనందున ఫ్యామిలీ కోర్టు కూడా ఏర్పాటు చేసే అవకాశాలు ఉన్నాయి. 10+ 2 సముదాయంలో ఫ్యామిలీ కోర్టును పేర్కొన్నప్ప టికీ ఏర్పాటు విషయంలో ఇంకా స్పష్టమైన ఆదేశాలు జారీ కాలేదు. అయితే జిల్లాకు ఫ్యామిలీ కోర్టు కూడా వస్తుం దనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఫ్యామిలీ కో ర్టులో జిల్లా వ్యాప్తంగా ఏడాదిలో సగటున 300 వరకు కేసులు నడుస్తుండగా, ప్రస్తుతం ఆ విభాగానికి చెంది న వారంతా..

(తరువాయి 7లో)

అభయారణ్యంలో విద్యార్థుల పర్యటన

జన్నారం, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): కవ్వాల్‌పులుల అభయారణ్యంలో శనివా రం మండల ఇసుక ట్రైనింగ్ అండ్ ప్లేస్ మెంట్‌కు చెందిన విద్యార్థులు పర్యటిం చారు. అటవీ ప్రాంతంలోని గోండుగూడ అటవీప్రాంతంతో పాటు పలు ప్రాంతాల్లో విద్యార్థులకు అడవిసంరక్షణ, వన్యప్రా ణుల సంరక్షణపై ఐటీకాస్ సిబ్బందితో పాటు డాక్టర్‌ప్రకాశ్ ప్రకృతి పర్యావరణం పై వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యా ర్థులతో పాటు అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠ


విగ్రహ ప్రతిష్ఠ చేపడుతున్న ఆలయకమిటీ సభ్యులు

రామకృష్ణాపూర్, జూన్7 (ఆంధ్రజ్యో తి): పట్టణంలోని సుభాష్‌నగర్ రెస్క్యూ స్టేషన్ వద్ద శనివారం పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ఘనంగాని ర్వహిం చారు. వేదపండితులు అంబప్రసాద్, సురే శ్‌శర్మల ఆధ్వర్యంలో మంత్రో చ్చారణల మధ్య విగ్రహ ప్రతిష్ఠ కార్యక్ర మాన్ని ఆలయ కమిటీ సభ్యులు రామ డుగు లక్ష్మణ్, కంభగోని సుదర్శన్‌గౌడ్, పె రిక సంపత్‌లు చేపట్టారు. బోనాలతో పెద్ద ఎత్తున అమ్మవారిని దర్శించుకొని మొక్కు లు చెల్లించుకోవాలని కమిటీ సభ్యులు కో రారు. రేపు జరుగనున్న పూజ కార్యక్ర మంలో భాగంగా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పున్నం, గోపి, రవి, శ్రీనివా స్, మల్లేశ్, మిట్ట సత్యనారాయణ, నరేడ్ల వెంకన్నలు పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

- కామ్రేడ్ వంగూరి రాములు, సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి



సమావేశంలో మాట్లాడుతున్న సీఐటీయు నాయకులు

మంచిర్యాలకలెక్టరేట్, జూన్7 (ఆంధ్రజ్యోతి): జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి కామ్రేడ్ వంగూరి రాములు అన్నారు. శనివారం మంచిర్యాల పట్టణంలోని చార్వాకహాల్ అనుబంధ సంఘాల జిల్లా అధ్యక్షకార్యదర్శుల సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను కాలరాస్తున్న ప్రధా ని నరేంద్ర మోదీకి తగిని బుద్ధి చెప్పాలన్నారు. నాలుగు లేబర్‌కోడ్‌లు అమలైతే వచ్చే ప్రమాదాన్ని కార్మికుల్లోకి విస్తృతంగా తసుకెళ్లాలన్నారు. ఏపీ ప్రభుత్వం క్యా బినేట్ సమావేశం నిర్వహించి నాలుగు లేబర్‌కోడ్‌లు అమలు చేయడానికి సి ద్ధమైందన్నారు. ఈ నాలుగు లేబర్‌కోడ్‌ల రద్దు కోసం జరిగే పోరాటంలో కా ర్మికులందరు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో దుంపల రంజిత్‌కుమార్ సీఐటీయు జిల్లా కార్యదర్శి, సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షురాలు భానుమతి, సీఐటీయుజిల్లా సహాయ కార్యదర్శులు శ్రీనివాస్, శోభ, సమ్మక్క, నాయకులు దేవదాస్, లక్ష్మణ్, రాజన్న, రమేష్, శ్రీనివాస్, చిన్నయ్య పాల్గొన్నారు

మెగా వైద్య శిబిరానికి స్పందన


వైద్యులను సన్మానిస్తున్న నిర్వాహకులు

మంచిర్యాలకలెక్టరేట్, జూన్7 (ఆంధ్రజ్యోతి): వైద్య శిబిరాలను ప్రజలు సద్వి నియోగం చేసుకోవాలని శనివారం నిర్వహించిన మెగా వైద్య శిబిరా నికి విశేష స్పందన లభించం సంతోషకరని రెడ్‌క్రాస్ సంస్థ జిల్లా కార్యవర్గ సభ్యులు, వైద్య శిబిరం ప్రోగ్రాం ఆర్గనైజర్ మదుసూదన్‌రెడ్డి, ప్రముఖ కంటి వైద్యులు సిహెచ్. నర్సయ్య పేర్కొన్నారు. శనివారం రెడ్‌క్రాస్ సంస్థ ఆర్‌వీఎం క్యాన్సర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించి ఉచితం గా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య శిబిరం ద్వారా ప్రజల్లో ఆసుపత్రుల పట్ల స్పష్టమైన అవగాహన వ స్తుందని చికిత్స పట్ల శ్రద్ధ పెరుగుతుందన్నారు. అనంతరం ముఖ్య అతిథి ని, ప్రత్యేక వైద్య బృందాన్ని శాలువాలతో ఘనంగా సన్మానించారు. 18 ఏ ళ్లుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వైద్య శిబిరాలను సైతం ప్రజల సౌ కర్యార్థం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్‌సంస్థ జిల్లా కార్యదర్శి చందూరి మహేందర్, కోశాధికారి సత్యపాల్‌రెడ్డి, కార్యవర్గ సభ్యు లు ఎడ్ల కిషన్, శంకర్‌వర్మ, సత్య నారాయణరెడ్డి, సంతోష్‌కుమార్, హరీశ్, సత్యనారాయణరావు, రెడ్‌క్రాస్ సంస్థ, ఆనంద నిలయం సిబ్బంది పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాల్లో ఆవోపా ముందుంటుంది

- ఆర్యవైశ్య మహాసభల రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాంతయ్య


ప్రమాణస్వీకారం చేసిన ఆవోపా సభ్యులు

లక్షెట్టిపేట, జూన్ 7(ఆంధ్రజ్యోతి): సామాజిక సేవా కార్యక్రమాల్లో అవో పా ఎప్పుడు ముందు వరుసలో ఉంటుందని ఆర్యవైశ్య మహాసభల రాష్ట్ర ఉపాధ్యక్షుడు నలుమాసు కాంతయ్య అన్నారు. పట్టణంలోని కన్యకాపర మేశ్వరి ఆలయంలో శనివారం ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ (ఆవోపా) నూతన సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ముఖ్య అ తిథిగా పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మా నవసేవయే మాధవ సేవ అని ఉన్న నానుడిని ఆవోపా సభ్యులు నిజం చేస్తున్నారని గర్వంగా చెప్పుకోవచ్చన్నారు. పేద కుటుంబాలకు ఆరోగ్యం, విద్యతో పాటు ఇతర అవసరాలకు ఆవోపా సభ్యులు అవోపా సభ్యులు అం దజేస్తున్న ప్రోత్సాహం చాలా గొప్పదన్నారు. ఇదే తరహాలో ఇప్పుడు నూ తనంగా ఎన్నికైన ప్రమాణ స్వీకారం చేస్తున్న సభ్యులు కూడా కొన సాగా లని సూచించారు. అనంతరం నూతన అధ్యక్షుడు కొత్త కిరణ్‌కు మార్, జిల్లా కార్యదర్శి కొంజర్ల శ్రీనివాస్, ఆర్థిక కార్యదర్శి రవీందర్, యూనిట్ కార్యదర్శి చింతల శ్రీనివాస్, ఆర్థిక కార్యదర్శి దుమ్మటి శ్రీకాంత్, జిల్లా మహిళ అధ్యక్షురాలు రమాదేవి, పట్టణ అధ్యక్షురాలు సరితల కార్య వ ర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈకార్యక్రమంలో ఐక్యవ్యాపార సం ఘం అధ్యక్షుడు మైలారపు సుధాకర్, కిరాణమర్చంట్ అధ్యక్షులు తాటికొం డ శ్రీనివాస్, రవీందర్. గుండ ప్రభాకర్ పాల్గొన్నారు.

సొంతింటి కలను నెరవేస్తున్న ప్రభుత్వం

బెల్లంపల్లి, జూన్7 (ఆంధ్రజ్యోతి): పేద మధ్య తరగతి ప్రజల ఇంటి కళను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని మాజీ మార్కెట్ కమిటీ చైర్మ న్ కారుకూరి రాంచందర్ అన్నారు. శనివారం మండలంలోని దుగ్నెపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధి దారులకు ప్రొసిడింగ్ పత్రాలను అందజేసి మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలతో పాటు ఇందిరమ్మ ఇళ్ల పథకానికి శ్రీకారం చుట్టింద న్నారు. అర్హులందరూ ఇందిరమ్మ ఇళ్లను నిర్మించుకొని ఇంటి కలను కాసా రం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ సురేశ్, నాయ కులు విజయ్, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

భూములు లాక్కుంటే ఊరుకునేది లేదు


మాట్లాడుతున్న కొయ్యల ఏమాజీ

నెన్నెల, జూన్ 7 (ఆంధ్రజ్యోతి) : అటవి గ్రామాల్లో నిరుపేదలు దశాబ్దాల తరబడి సాగు చేసుకుంటున్న భూములను అటవీశాఖ అధికారులు దాడులు చే సి లాక్కొనే ప్రయత్నాలు చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజీ అన్నారు. జీవనాధారమైన భూములు స్వాధీనం చేసుకుంటే ఊరు కునేది లేదని హెచ్చరించారు. మండలంలోని ఖర్జీ, దమ్మి రెడ్డిపేట, జంగాల్‌పేట, కొత్తగూడం గ్రామాల్లో శనివారం బీజేపీ నాయకులు పర్యటించారు. ఈ సందర్భంగా ఏమాజీ మా ట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిరుపేద రైతులను లక్ష్యంగా చేసుకొని దాడులు చేస్తుందన్నారు. పోడు రైతుల జోలికి వెళ్లొద్దని మంత్రి సీతక్క ఆదేశించినప్పటికి అటవి అధికారుల తీరు మారడం లేదన్నారు. ఈ ప్రాంత రైతుల గోడు స్థానిక ఎమ్మెల్యే వినోద్ పట్టిం చుకోవడం లేదని ఆరోపించారు. ఎమ్మెల్యే గ్రామాలకు రాకుండా హైదరా బాదుకు పరిమి తం అయ్యారని అన్నారు. బాధిత రైతులకు అండగా తమ పార్టీ నిలబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి గోవర్ధన్, మండల అధ్యక్షులు అంగిళి శేఖర్, నాయకులు శ్రీనివాస్, అరవింద్ పాల్గొన్నారు.

రేపు ఉచిత చేప మందు పంపిణీ

దండేపల్లి, జూన్, 7 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని బస్టాండ్ సమీ పంలో ప్రభుత్వ పాథమిక పాఠశాల ఆవరణలో ఈనెల 9న దండేపల్లి గ్రామ స్థుల సహకారంతో ఉచితంగా చేప మందు ఇస్తున్నట్లు నిర్వాహకులు తెలిపా రు. దండేపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మృగశిరకార్తె సందర్భంగా సో మవారం ఉదయం 6గంటల ఉచితంగా చేప మందు పంపిణీ చేయనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఆస్తమా, ఉబ్బస వ్యాధిగ్రస్తులు చేప మందు పం పిణీ కార్యక్రమానికి హజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉచిత చేపల మందు కార్యక్రమానికి ఒక రోజు ముందే దూర ప్రాంతం నుంచి వచ్చే వారికి కొక్కిరాల రఘుపతిరావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు స్థానిక మాజీ ఎంపీటీసీ సభ్యు లు ముత్యాల శ్రీనివాస్ తెలిపారు.

ప్రధాని మోదీ పాలనలో దేశం అభివృద్ధి


చెన్నూరులో ఎన్నికైన వారికి నియామక పత్రాలను అందజేస్తున్న బీజేపీ నాయకులు

చెన్నూరు, జూన్ 7 (ఆంధ్రజ్యోతి) : ప్రధాని మోదీ పాలనలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్ పేర్కొన్నారు. శనివారం చెన్నూరు పట్టణంలో బీజేపీ పట్టణాధ్యక్షుడు తుమ్మ శ్రీ పాల్ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ 11 సంవత్సరాల సుపరిపాలన, పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని బీజేపీ కార్యాలయంలో మొక్కలు నాటారు. ఈ సం దర్భంగా దుర్గం అశోక్ మాట్లాడుతూ ప్రధాని మోదీ అన్ని వర్గాల సంక్షే మానికి కృషి చేస్తున్నారని, అనేక పథకాలను ప్రవేశపెడుతున్నారన్నారు. అలాగే చెన్నూరు పట్టణంలో స్థానిక సమస్యలపై పోరాటాలు చేస్తామని తెలిపారు. అనంతరం చెన్నూరు పట్టణ నూతన కమిటీని ఎన్నుకున్నారు. పట్టణ ఉపాధ్య క్షురాలుగా జాడి సురేఖ, సత్యనారాయణ, శాంతకుమారి, పట్టణ ప్రధాన కార్య దర్శిగా కాయిత రాజేశ్వర్, కార్యదర్శులుగా రేణుకాదేవి, సుధీర్, వెంకటేష్, నరే ష్, కోశాధికారిగా మధుకర్‌లను ఎన్నుకున్నారు. నియామకమైన వారికి నియా మక పత్రాలను అందజేశారు. ఈకార్యక్రమంలో నాయకులు వెంకట నర్సయ్య, శ్రీనివాస్, శివకృష్ణ, మాణిక్, శంకర్, దుర్గ ప్రసాద్, రాజబాపు, శ్రీకాంత్, శ్రావణి, సతీష్, వినోద్‌కుమార్, మహేష్, రమేష్, అభిలాష్ పాల్గొన్నారు.

మూడు రోజులు మురిపించిన వర్షాలు

- ఉక్కపోతతో..ఉక్కిరిబిక్కిరి
- నిర్మానుష్యంగా మారిన రహదారులు


నిర్మానుష్యంగా ఉన్న బెల్లంపల్లి చౌరస్తా రోడ్డు

మంచిర్యాలక్రైం, జూన్7 (ఆంధ్రజ్యోతి): పదిహేను రోజుల క్రితం వరుసగా మూడు రోజులు మురిపించిన వర్షాలు అటే వెళ్లాయి. రు తుపవనాలు రాక ముందే అల్పపీడన ప్రభావం వల్ల జిల్లా కేంద్రం లో పలుచోట్ల వర్షాలు భా రీగానే కురిసాయి. రోహిణి కార్తెలో రోకళ్లు పలుగుతాయనే సామెత ఉండనే ఉంది. అయినప్పటికీ తుఫాను వ ల్ల వర్షాలు కురిసి వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. అధిక ఉ ష్ణోగ్రతలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న జనాలకు వర్షాలు కాస్త ఉపశ మనం ఇచ్చనట్లు అయింది. మళ్లీ వర్షాలు పత్తాలేకుండా పోవడం, విపరీతమైన ఉక్కపోత, వేడి ఉండడంతో తట్టుకోలేకపోతున్నారు. వేసవి కాలంలో ఎండ తీవ్రత వల్ల ఇబ్బంది కంటే కురిసిన వర్షం వల్ల తేమ ఏర్పడడం తో ఉక్కపోత తీవ్రతరమైంది. ఇళ్లల్లో పది ని మిషాలు కూలర్లు, ఏసీలు లేకుం డా ఉండలేని పరిస్థితి నెలకొంది. మంచిర్యాల పట్టణంలో శనివారం 40డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోద య్యాయి. మధ్యాహ్నం సమయంలో రోడ్లు నిర్మానుశ్యంగా మారా యంటే ఎండ ప్రభావం ఎంత ఉందో తెలిసిపోతోంది. ఉదయం 5గంటల నుంచి 11 గంటల వరకు తమ పనులను ము గించుకొని ఇంటికి వెళ్తున్నామని కూలీలు తెలుపుతున్నారు. వాతావరణం చల్ల బడితే కానీ ఇబ్బందులు తప్పవని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

ప్రేమ త్యాగం పరోపకారానికి ప్రతీక బక్రీద్


సీసీసీ ఈద్గా వద్ద ప్రార్థన చేస్తున్న ముస్లింలు


ఈద్గాలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

మంచిర్యాలకలెక్టరేట్, జూన్7 (ఆంధ్రజ్యోతి): ప్రేమ, సహనం, త్యాగం పరోపకారానికి ప్రతీకగా బక్రీదు పండుగ నిలుస్తుందని ము స్లిం మైనార్టీ మత పెద్దలు మౌలానా ఇంతియాజ్ రజ్వి, ఎండీ షాకీ ర్ అహ్మద్ పేర్కొన్నారు. శనివాం బక్రీద్ పర్వదిన వేడుకలను ఘ నంగా జరుపుకున్నారు. జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఈద్గాల వద్ద ప్రత్యేక నమాజ్‌లు చేశారు. అనంతరం ఒకరికొకరు ఆలింగం చేసు కొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మత పెద్దలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కులమతాలకు అతీతంగా కలిసి మెలిసి జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అహిలే జమాత్ తాజిం కమిటీ అధ్యక్షులు సయ్యద్ అబీబ్, షకీర్, సయ్యద్ అఫ్సర్, ఎండీ సోహె ల్‌ఖాన్, అలీం, బాషా, అజీమోద్దీన్ పాల్గొన్నారు.

నస్పూర్ : బక్రీద్ పర్వదినం సందర్భంగా శనివారం నస్పూర్ ప ట్టణంలో ముస్లింలు ఈద్గాల వద్ద ప్రార్థనలు చేశారు. ఒక్కరికొక రు పండగ శుభాకాంక్షలను తెలియజేసుకున్నారు. వివిధ పార్టీల కు చెందిన నేతలు ముస్లింలకు శుభాకాంక్షలు చెప్పారు. బక్రీద్ పం డగను ఘనంగా జరుపుకున్నారు. బక్రీద్ పండగ సందర్భంగా పట్ట ణంలో సీఐ ఆకుల అశోక్, ఎస్సై ఉపేందర్ రావులు బందోబ స్తును పర్యవేక్షించారు.

కేంద్ర పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు వెంకటరమణరావు


దండేపల్లిలో సమావేశంలో ప్రసంగిస్తున్న బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు వెంకటరమణరావు

దండేపల్లి, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడు తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు వెంకటరమణరావు అన్నారు. దండేపల్లి బీ జేపీ కార్యాలయంలో జిల్లా పార్టీ ఆదేశాల మేరకు మండల అధ్య క్షుడు బందెల రవిగౌడ్ అధ్యక్ష తన శనివారం నూతన కార్యవర్గ కమి టీ, మండల శక్తి కేంద్రాల కమిటీని ప్రకటించారు. ఈ సంద ర్భంగా ఆయన హాజరై మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ ఒక చారి త్రాత్మక మైన విజయం సాధించిన నేపథ్యంలో దేశ ప్రజలు గర్విస్తు న్నారన్నా రు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటి వరకు చేసిన సంక్షేమ కార్యక్ర మాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. అనంతరం నూతన కార్య వర్గ కమిటీ ఆయన ప్రకటించారు. బీజేపీ మండల అధ్యక్షుడిగా బం దెల రవిగౌడ్, ప్రధాన కార్యదర్శిగా పత్తిపాక సంతోష్, అక్కల దివ్య, ముత్తె అనిల్, ఉపాధ్యక్షులుగా డాంకా లక్ష్మణ్, వనపర్తి రాకేష్, ఎర్రం విజ యేందర్, మిగితా కార్యవర్గం శక్తి కేంద్రాల కార్య వర్గ కమిటీని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మాజీ బీజేపీ మండల అధ్యక్ష కార్యద ర్శులు గోపతి రాజయ్య, ఎంబడి సురేందర్, పీఏసీఎస్ చైర్మన్ బెదుడ సురేష్, మాజీ వైస్ ఎంపీపీ చిట్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.